నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 30, నవంబర్ 2022 16 పేజీలు






2లో...

## ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



2లో...

## ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

**సూర్యాపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :**
జిల్లాలోని పౌరులందరూ తప్పనిసరిగా ఆధార్ కార్డుతో పాటు తమ మొబైల్ నెంబరును అనుసంధానం చేసుకోవాలని, అలాగే ఆధార్ డేటాను నవీకరణ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు డిస్ట్రిక్ట్ లెవెల్ ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ ను నెంబర్ను అనుసంధానం చేసుకోవాలని అలాగే బర్త్ రిజిస్ట్రేషన్ కూడా ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సంక్షేమ అభివృద్ధి పథకాల పౌర సేవలు పొందాలనుకునేవారు ఆధార్ నవీకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. 2016 కంటే

- కేసీఆర్ కిట్లతోనే సరిపెడుతున్న ప్రభుత్వం
- ప్రభుత్వ ఆస్పత్రిల్లో పెరుగుతున్న ప్రసవాలు
- నగదు అందజేతపై సన్నగిల్లుతున్న నమ్మకం

# బాలింతలకు.. బకాయిలు



### ప్రభుత్వ నగదు ప్రోత్సాహం అందక ఎదురు చూపులు

కేసీఆర్ కిట్ పథకం కేవలం కిట్లకే పరిమితమౌతోంది. ప్రభుత్వం అందించే నగదు ప్రొత్సహం మాత్రం ఇవ్వడం లేదు. అడపిల్లకు పుడితే రూ.13వేలు, మగబిడ్డ పుడితే రూ.12 వేలు ఇస్తున్నారు. ఈ ప్రొత్సహకాలను రెండు కాన్పులకు అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రస్తుతం పురుడు పోసుకున్న శిశువులకు మాత్రం కిట్‌లు మాత్రమే అందుతున్నాయి. నిధుల కొరతతో లబ్ధిదారుకులకు మాత్రం బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కావడం లేదు. దీంతో బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాలు, ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయింది.

ప్రభాతవార్త ప్రతినిధి, సూర్యాపేట

2 లో..



తొలి చూపే సక్కగ లేదు.. మలి చూపైనా వస్తదా..

- పూర్తికాని ఫస్ట్ ఫేజ్ ఆపరేషన్లు
- జిల్లాలో 50 వేల మంది అపరేషన్ల కోసం ఎదురుచూపు
- రెండో దశకు సర్కారు కసరత్తు- ఏర్పాట్లలో జిల్లా అధికారులు
- జనవరి 18న ప్రారంభానికి రెడీ

# కంటి వెలుగుపై నో క్లారిటీ

2 లో..

**సూర్యాపేట కలెక్టరేట్, ప్రభాతవార్త:**
రెండో విడత కంటివెలుగు కార్యక్రమానికి వైద్యశాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 18 నుంచి రాష్ట్ర ప్రబుత్వ ఆదేశాల మేరకు గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు. అయితే మొదటి విడత ఆధారంగా రెండో విడత కంటి వెలుగు కార్యాక్రమనికి ఏర్పాట్లు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తుండగా మొదటి వెలుగు లక్ష్యం పూర్తి కాకుండానే రెండవ విడత ఇప్పుడు అధికారులకు కత్తి మీద సాములా మారుతుంది. మొదటి విడత కంటి పరీక్షలో అనేక మందికి ఆపరేషన్లు చేయాల్సి ఉండగా వాటిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. దీనితో మొదటి విడతకు చెందిన



# అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి



2లో...

**నల్లగొండ కలెక్టరేట్, నవంబర్ 29 ప్రభాతవార్త**
ఓటర్ జాబితా పరిశీలకురాలు విజయేంద్రబోయి జిల్లాలోని నల్గొండ, మునుగోడు, నకిరేకల్ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం సందర్శించారు. నల్గొండ నియోజక వర్గ పరిధిలో నల్గొండ మండలం కంచనపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అధనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి సందర్శించారు. పోలింగ్ కేంద్రంలో బూత్ లెవెల్ అధికారులతో ఓటర్ నమోదు, ఓటర్ జాబితాలో

# బాలింతలకు బకాయిలు..

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రభుత్వం కేసీఆర్ కిట్ పథకంను ప్రవేశపెట్టింది. ఈ పథకం ప్రారంభం నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి గర్భిణులు రావడంతో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రజా ఆరోగ్యంతోపాటు ప్రభుత్వ ఆస్పత్రుల పై ప్రజలకు నమ్మకం కలిగించేలా అనేక రకాల కార్యక్రమాలను చేపడుతోంది.అందులో భాగంగా మాతాశిశు సంరక్షణకు పెద్ద పీట వేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుపేద గర్భిణులకు ప్రసవానికి ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి అప్పుల పాలు కాకుండా, ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవం అయ్యేలా సకల సౌకర్యాలు కల్పించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కిట్ పథకం సత్ఫలితాలు ఇస్తున్నప్పటికి, కేవలం బాలింతలకు కేసీఆర్ కిట్ ఇచ్చి సరిపెడుతున్నారు. కానీ ప్రభుత్వం అందించే నగదు ప్రొత్సహం మాత్రం ఇవ్వడం లేదు. అడపిల్లకు పుడితే రూ.13వేలు, మగబిడ్డ పుడితే రూ.12 వేలు ఇస్తున్నారు. ఈ ప్రొత్సహకాలను రెండు కాన్పులకు అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రస్తుతం పురుడు పోసుకున్న శిశువులకు మాత్రం కిట్‌లు మాత్రమే అందుతున్నాయి. నిధుల కొరతతో లబ్ధిదారుకులకు మాత్రం బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కావడం లేదు.దీంతో బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాలు, ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్న ఫలితం లేకుండా పోయింది. 2021 ఏప్రిల్ నుంచి మార్చి 2022 వరకు అనేక మందికి నగదు అందలేదు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రభుత్వానికి నివేధక పంపించినప్పటికి నిధుల లేమితో లబ్ధిదారులకు నగదు అందడం లేదని వైద్యాధికారులు చెబుతున్నారు.

గర్భిణులు ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలి. వివిధ రకాల టీకాలు వేయడంతో పాటు ఆరోగ్య పరీక్షుల చేస్తారు. పురుడు పోసుకున్నంక పుట్టిన శిశువుకు టీకాలు వేయడంతో పాటు వారి ఆరోగ్యానికి ఉపయోగపడే కిట్ ఇస్తారు. రెండు నెలల తర్వాత ఆరోగ్యంగా ఉండటానికి నాణ్యమైన, పౌష్టికాహారం తీసుకోవడానికి రూ.3 వేల వారి ఖాతాలో జమ చేస్తారు. ప్రసవ సమయంలో మగ శిశువు పుడితే రూ.4 వేలు, ఆడపిల్ల పుడితే రూ.5 వేలు జమ చేస్తారు.

తర్వాత మూడున్నర నెలల్లో టీకా ఇవ్వడానికి రూ. 3వేలు, 9 నెలల్లో వేయించడానికి రూ.2 వేలు అందజేస్తారు. బాలింతలకు నాలుగు విడుతల్లో ప్రొత్సహకాలు మంజూరు చేయాలి. కానీ అధికారుల నిర్లక్ష్యంతో నగదు సకాలంలో రాక చిన్నారులు, గర్భిణులలకు పౌష్టికాహారం పొందిందేందుకు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

## అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

మార్పులు,చేర్పులపై వచ్చిన దరఖాస్తులు ఏవిధంగా పరిష్కరిస్తున్నారు అడిగి తెలుసుకొని,రిజిసర్లు పరిశీలించారు. 1.1.2023,1.4.2023, 1.7.2023,1.10.2023 నాటికి 18 సంవత్సరం లు నిండిన నూతన ఓటర్లు నమోదు చేస్తున్నారా, ఏ విధంగా నమోదు చేస్తున్నారు. డుప్లికెట్ ఓటర్ లు,మరణించిన ఓటర్లను ఓటర్ జాబితా నుండి తొలగిస్తున్నరా?,పోలింగ్ స్టేషన్ పరిధిలో జనాభా,ఎన్నికల కమిషన్ నిబంధనల ననుసరించి ఎలక్టోరల్ పాపులేషన్(ఈ.పి.రేషియో),జెండర్ రేషియో ఎలా వుంది?స్వీప్ కార్యక్రమాలపై అడిగి తెలుసుకుని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి టి.వినయ్‌కృష్ణా రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా ,మున్సిపల్ పట్టణంలో చెత్త సేకరణ వాహనాల్లో వాయిస్ రికార్డ్ ప్లే చేయడం ద్వారా,కళాశాలల్లో ఈ.అర్.ఓ.ల ద్వారా సమావేశాలు నిర్వహించి నూతన ఓటర్ నమోదుపై వివరిస్తున్నట్లు,అదే విధంగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఓటర్ లకు అవగాహన కలిగిస్తున్న ట్లు వివరించారు తొలుత మునుగోడ్ నియోజక వర్గ పరిధిలో చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట,నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.చిట్యాల మండలం పెద్ద కాపర్తిలో ఆమె వెంట అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం కడురమణీయం

**3 స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహ్మారెడ్డి**

**శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం**





**నార్కట్‌పల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త**

శ్రీ వల్లీ దేవ సేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు శివారులోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి క్షేత్రంలో మంగళవారం కమనీయంగా కడు రమణీయంగా జరిగింది.చాలా అరుదుగా వచ్చే మంగళవారం సుబ్రహ్మణ్య షష్ఠి పవిత్ర పుణ్య దినము కావడంతో సుబ్రహ్మణ్య క్షేత్రంలో అనేక ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు.ధూప దీప నైవేద్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలయ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ మరియు అర్చక బృందం వేద మంత్రోఛ్చారణల మధ్య స్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగినది.దేవతామూర్తులను వధువరులుగా అందంగా అలంకరించి కళ్యాణ ఘట్టాలను వాటి విశిష్ఠతలను వివరిస్తూ నిర్వహించిన స్వామి వారి పరిణయోత్సవం భక్తులు భక్తి శ్రద్ధలతో ఆలకించి స్వామి అమ్మవార్లను కొలుచుకున్నారు.అశేష సంఖ్యలో హాజరైన భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో కళ్యాణోత్సవాన్ని తిలకించి తమ మొక్కులు చెల్లించుకుని ఆశీర్వచనములను అందుకున్నారు.అనంతరం దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.కార్యక్రమాలలో నూకల నర్సింహ్మారెడ్డి దంపతులు, తేరటుపల్లి హనుమంతు, పందిరి గీతా రమేశ్, చందా రవీందర్, శీల సత్యనారాయణ, వల్లాల చంద్రయ్య, ముంత నర్సింహ్మ, గుండాల నరేశ్, మాస శ్రీను, కిట్టు, బండారు శ్రీనివాస్, దోసపాటి విష్ణుమూర్తి, రాంబాబు,గ్రామస్థులు, చుటుట ప్రక్కల గ్రామాల వారు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**భువనగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త :**

ఓటరు నమోదు ప్రత్యేక శిభిరాలను సద్వినియోగం చేసుకుని జనవరి 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటు నమోదు ప్రచార కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో బుధవారం నుండి డిసెంబర్ 7 వరకు ఓటరు నమోదు కార్యక్రమంపై విద్యార్థులకు తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే అవగాహన ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే డిసెంబర్ 3,4 తేదిల్లో నూతన ఓటు నమోదు ఓటరు జాబితా సవరణ కార్యక్రమాలపై ప్రత్యేక శిభిరం నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రతీ పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, ఓటరు నమోదు, సవరణ దరఖాస్తు ఫాములు అందుబాటులో ఉంటాయని, ఓటరు తమ వివరాలను పరిశీలన చేసుకునేందుకు సంబందిత ఓటరు జాబితా అందుబాటులో ఉంటుందని, ధరఖాస్తు చేసుకునేందుకు బూత్ స్థాయి అధికారులు అవగామన కల్పించడం జరుగుతుందన్నారు. నూతనంగా ఓటు నమోదు కొరకు ఫారం 6, జాబితాలో పేరు తొలగించడం కోసం ఫారం 7, చిరునామ మార్పు, వివరాల సవరణ, ఓటరు కార్డు భర్తీ, వైకల్యం ఉన్న వ్యక్తుల గుర్తింపు కొరకు ఫారం 8ను వినియోగించడంతో పాటు ఆన్‌లైన్, ఓటర్ హెల్ప్‌లైన్ ఆప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓటర్ నమోదు కోసం డిసెంబర్ 8 ఆకరు తేది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపెందర్‌రెడ్డి, ఇంటర్‌మీడియట్ నోడల్ అధికారి రమణి, పౌర సంబందాల అధికారి పి.వెంకటేశ్వర్‌రావు, కలెక్టరేట్ సూపరిండెంట్ కె.నాగలక్ష్మి, తెలంగాణ సాంస్కృతిక సాధరి కళాకారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగుపై నో క్లారిటీ

(మొదటి పేజీ తరువాయి..)

అనేకమంది ఆపరేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.

### 236మందికే ఆపరేషన్లు

జిల్లాలో 5లక్షల 76వేల 31మందికి పరీక్షలు నిర్వహించగా, 1లక్ష 04వేలమందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. 50,425మందికి ఆపరేషన్ కోసం సిఫారసు చేశారు. వాటికి నేటి వరకు ప్రబుత్వం నుంచి ఎటువంటి గ్రీన్‌సిగ్నల్ లభించలేదు. జిల్లాలో 26 బృందాలుగా ఏర్పడి 6నెలల పాటు కంటి చూపు తక్కువగా ఉన్న వారికి పరీక్షలు నిర్వహించారు. అద్దాలతో కొంతమందిని సరిపెట్టారు. కేవలం 236మదికి మాత్రమే ఆపరేషన్ చేసి చూపును మెరుగుపర్చారు. ఇంకా 50వేల మందికిపైగా ఆపరేషన్లు చేయాల్సి ఉండగా నేటి వరకు దీనిపై స్పష్టత రాలేదు. రెండో విడత కంటి పరీక్షలు తమకు చేస్తారని అనేక మంది ఎదురుచూస్తున్నారు.

### రెండో దశకు సర్కారు కసరత్తు

రెండో విడత కంటి వెలుగు పై అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండో విడత లో సుమారు 7.50లక్షల మందికి పరీక్షలు నిర్వహించనున్నారు. ఇందుకోసం 8 బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక పక్కా సిబ్బంది కొరత వేదిస్తుండగా మరోపక్క కంటి పరీక్షల కోసం మిషన్లు రిపేర్లలో ఉన్నాయి. వీటిని 16 మిషన్లు హైదరాబాద్ కు పంపించి రిపేర్లను చేయిస్తున్నారు. వీటితో పాటు ప్రబుత్వం మొదటి విడతలో అపరేషన్ల కోసం సిఫారసు చేసిన వారికి ఎలా నిర్వహించాలో ప్రబుత్వం నుండి ఎలాంటి గైడ్ లైన్స్ విడుదల చేయలేదు. మొదటి విడత గైడ్ లైన్స్ ఆధారంగా రెండో విడత కంటి వెలుగు నిర్వహిస్తమని ఆఫీనార్లు చెప్తున్నారు.

### 8బృందాలలో కంటి పరీక్షలు

– డాక్టర్ కోట చలం, డిఎంహెచ్ఓ, సూర్యాపేట జిల్లా రెండో విడత కంటి వెలుగు కార్యాక్రమం కొరకు యాక్షన్ ప్లాన్ ప్రబుత్వానికి పంపించాము. జిల్లాలో 8బృందలు 7.50లక్షల మందికి పరీక్షలు నిర్వహిస్తాం. కళ్ళజోడు, ఆపరేషన్లు అవసరమైన వారికి చేయించేందుకు సిద్ధంగా ఉన్నాం.

## ప్రభుత్వ ప్రొత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి

**భువనగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త :**

ప్రభుత్వం అందించే ప్రొత్సాహకాలతో సూక్ష్మతరహ పరిశ్రమ, సుక్ష్మ ఆహారశుద్ధి పరిశ్రమ పథకాలను సక్రమంగా వినియోగించుకుని జీవన ప్రమాణాలు మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మంధిరంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆద్వర్యంలో సూక్ష్మతరహ పరిశ్రమలు, సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని జీవన ప్రమాణాలు మెరుగుపర్చుకోవాలన్నారు. నూతన ఆలోచనలతో యునిట్లు నెలకొల్పి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధిపథంలో సాగాలన్నారు. బ్యాంకు రుణాలు నిర్ణీత సమయంలో చెల్లించినట్లైతే రానున్న రోజుల్లో బ్యాంకు సహకారంతో ఇంకా వృద్ధిచెందవచ్చున్నారు. ఆహార ఉత్పత్తులకు సంబందించి ఎన్నో నూతన ఆలోచనలతో యునిట్లు నెలకొల్పుతున్నారని, యువత, మహిళా సంఘాల సభ్యులు అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. జిల్లా పరిశ్రమ కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ సూక్ష్మ తరహ పరిశ్రమలకు సంబందిత తయారి రంగానికి గ్రామీణ ప్రాంతాల్లో 25, పట్టణ ప్రాంతాల్లో 15, మహిళలు, ఎస్సి, ఎస్టికి సంబందించి గ్రామీణ ప్రాంతాల్లో 35, పట్టణ ప్రాంతాల్లో 25 శాతం సబ్సిడి క్రింద సూక్ష్మ ఆహార పరిశ్రమ రంగంలో 35 శాతం సబ్సిడి లభిస్తుందన్నారు. ఈ సదస్సులో జిల్లా లీడ్ మేనేజర్ శివరామకృష్ణ, కెవిఐసి అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణరావు, ఎంఎస్‌ఎంఈడిఐ అసిస్టెంట్ డైరెక్టన్ నవీన్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిపిఎం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ను అనుసంధానం చేసుకోవాలి

ముందుగా ఆధార్ గుర్తింపు కార్డు పొందినవారు యు ఐ. డి. ఏ ఆదేశాల ప్రకారం సంబంధిత పత్రాలతో మీసేవ కేంద్రాలలొ సంప్రదించాలన్నారు. ఈ నవీకరణ ప్రక్రియ కు సంబంధించిన తగిన చర్యలు తీసుకోవాలని మీసేవ ఈ– డిస్టిక్ మేనేజర్ ఇక్బాల్ ని కలెక్టర్ ఆదేశించారు.వివిధ ఉద్యోగాల దరఖాస్తులు, బ్యాంకు ఖాతాలు, ధ్రువపత్రాలు పొందేందుకు, స్థలాల రిజిస్ట్రేషన్ ,సిమ్ కార్డు తీసుకునేందుకు , రేషన్ కార్డు పొందడం వంటి పలు సేవలు సులభంగా పొందాలంటే ఈ ప్రక్రియ వేగంగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచించారు. మీ సేవకు ఇచ్చిన ఆధార్ సెంటర్ ను వారికి కేటాయించిన ప్రబుత్వ కార్యాలయాలలో మాత్రమే ఆధార అనుసంధానం ప్రక్రియ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటరు గుర్తింపు కార్డు వివరాలను కూడా ఆధార్ కు అనుసంధానం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు, ఆర్డీవోలు కిషోర్ కుమార్, రాజేంద్ర కుమార్, వెంక రెడ్డి, డిడబ్ల్యూఓ జ్యోతి పద్మ, డీఎస్పీ నాగభూషణం, ఆధార్ రీజినల్ సెక్షన్ ఆఫీసర్ పి ఎన్ వి ఆర్ కృష్ణ, అకౌంట్ ఆఫీసర్ వినయ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక తనిఖీలు పారదర్శకంగా నిర్వహించాలి

**: జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్**

*అర్వపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త*



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై నిర్వహించే సామాజిక తనిఖీలను పారదర్శకంగా నిర్వహించాలని జడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవ్ అన్నారు. మంగళవారం సామాజిక తనిఖీల్లో భాగంగా అర్వపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజయ, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, కనుకు పద్మ శ్రీనివాస్,ఉప సర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, పంచాయితీ కార్యదర్శి మాగి నాగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి నరేష్, వార్డు సభ్యులు, దీపిక, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, ఉపాధి హామీ మేట్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా మహిళ మృతి

*రాజాపేట, నవంబర్ 29 ప్రభాతవార్త*



రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన మాడోతు కమలి ఎలియాస్ కమలమ్మ (55) సోమవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళ వారం మృతురాలు కమిలి సోదరుడు గుగులోతు బక్లు పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు ప్రకారం వివరాలు తెలిపారు. అనారోగ్యంతో సోమవారం రాత్రి ఆలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించిన కమిలి అప్పటికే కమలి మృతి చెందిందని డాక్టర్లు నిర్ధారించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తన సోదరి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిందని ఫిర్యాదుల పేర్కొనగా కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం శవాన్ని అప్పగించినట్లు ఎస్సై చెప్పారు.

## నేడు మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రాక

*మోతె, నవంబర్ 29, ప్రభాతవార్త*

మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని అన్నారిగూడెం, నరసింహపురం, సర్వారం , గ్రామాలలో ఇటీవలే మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల నాయకులు ,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు.

## కామ్రేడ్ పిడమర్తి వెంకన్న స్తూప ఆవిష్కరణలో పాల్గొన్న బండ్రు విమల

*ఆత్మకూరు (యస్ ), నవంబర్ 29, ప్రభాతవార్త*



ప్రజా ఉద్యమాల కోసం విప్లవ పార్టీలు ఏకతాటి పైకి రావాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యూరాలు విమలక్క అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఇస్తలపురం గ్రామంలో నిర్వహించిన పిడమర్తి వెంకన్న స్తూపన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభలో ఆమె మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల కోసం విప్లవ జెండా పట్టి అనేక మంది అమరులయ్యారు అన్నారు. బెల్లి నాగరాజు సభ అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు కూలీ పోరాట సమితి గౌరవ అధ్యక్షులు కొమరన్న, రైతు కూలీ పోరాట సమితి అధ్యక్షులు నాగిరెడ్డి అరు ణోదయ అధ్యక్ష కార్యదర్శులు మోహన్, మల్సూర్, కార్యదర్శి విజయ్, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జానీ తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దారును సన్మానించిన సట్టు తిరుమలేశ

*రాజపేట, నవంబర్ 29 ప్రభాతవార్త*



రాజాపేట తాసిల్దార్ రవికుమార్‌ను మంగళవారం రజక సంఘం రాష్ట్ర కన్వీనర్సట్టు తిరుమలేష, ఎండి షరీఫ్ ఆర్ఐ జూనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురం గ్రామాన్ని మండలంలో ప్రకటించాలని జిల్లా మంత్రికి వినతి పత్రం అందజేత

*రాజాపేట నవంబర్ 29 ప్రభాతవార్త*



రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని నూతన మండలం ఏర్పాటుగా గెజిట్ ప్రకటించాలని. మంగళవారం జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిని తననివాసం హైదరాబాద్ లోఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునితమహేందర్ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు తుంగ బాలు ఆధ్వర్యంలో రఘునాథపురం మండల సాధన కమిటీ జె.ఏ.సి. సభ్యులతో కలిసి మండల దీక్ష వివరాలను వివరించి. అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ దీక్ష కార్యక్రమల ఫొటోలు,పత్రిక కథనాల ఆల్బమ్ లు. మండల ఏర్పాటు కోసం వినతిపత్రం ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దృష్టికి తీసుకువెళ్ళి రఘు నాథపురం నూతన రెవెన్యూ మండలంగా. ప్రకటించి గెజిట్ ను విడుదల చేయాలని కోరిన. అఖిలపక్షల నాయకులు మంత్రి సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరలో నూతన మండల ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తో చర్చించి నూతన మండల ఏర్పాటు దిశగా గెజిట్ విడుదల కోసం కృషి చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మాజీ ఎంపీపీ అరుణ బుచ్చి రెడ్డి,మదర్ డెయిరీ డైరెక్టర్ ఆర్కాల గాల్ రెడ్డి,దూదివేంకటపుర్ సర్పంచ్ వస్పారి ధనలక్ష్మి విష్ణు,చిన్నగౌరయిపల్లి సర్పంచ్ బిమానపల్లి అనురాధ,కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి కృష్ణా, సర్పంచ్ గడిపెల్లి శ్రవణ్,ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్,మాజీ సర్పంచ్ రమిండ్ల నరేందర్,గుర్రం సిద్దిరాములు,బింగి రమేష్, దస్తగిరి, కటకం నగేష్,కలకుంట్ల కొమురయ్య, కనుగంటి శ్రీనివాస్ రెడ్డి,కొన్నే రామచంద్రయ్య, చల్లురు చిన్న పోచయ్యా, మరబోయిని సోమయ్య,కొన్నే పోచయ్య,కటకం పెద్ద వెంకటేష్,నల్ల అశోక్,బొద్దుల వెంకటేష్,బల్ల యదేష్, కటకం గణేష్,బండారి రాజు,బింగి బలరాజ్, లోక శ్రీశేలం,చెన్న నర్సింగ్ రావు, రసురి నర్సయ్య,గుజ్జ రామచంద్రమ్,ఎదునూరి ప్రభాకర్, పులి శ్రీకాంత్,కర్నాటి రాజేష్,రసమల్ల శ్రీశేలం, సత్యనారాయణ, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలి

*సూర్యాపేట, నవంబర్ 29, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ అందజేయాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 34 ,35 వార్డులలో బొజ్జ కాంతమ్మ ఆధ్వర్యంలో జరిగిన వార్డు వార్డుకు కాంగ్రెస్ పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్ల నిధులు నియామకాలు జరుగుతాయని సకల జనులు ఉద్యమం చేసి తెలంగాణను తెస్తే సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చి ప్రజల ఆకాంక్షలను విస్మరించారని ఆరోపించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దళితులకు 3 ఎకరాల భూమి దళితుడే ముఖ్యమంత్రి నిరుద్యోగ భృతి అందిస్తానంటూ మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చాడని విమర్శించారు. తొమ్మిది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతుందని సీఎం కేసీఆర్ కుటుంబం మాత్రం రాజ భోగాల అనుభవిస్తుందని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి తో పాటు ప్రభుత్వ శాఖలో ఖాళీలను భర్తీ



చేసేలా నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పట్ల కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు . రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

# యంఎల్‌ఏ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మళ్ళీ గెలవదు

**ఆలేరులో గెలుపు గుర్రం బీర్ల ఐలయ్యనే**
**ఆలేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజన్ నరేష్**

*రాజపేట, నవంబర్ 29, ప్రభాతవార్త*



ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఇంజ నరేష్ మంగళవారం అన్నారు. రఘునాథపురం గ్రామం నుండి కేవలం ఆరుగురు మాత్రమే కాంగ్రెస్ పార్టీని వదిలి టిఆర్ఎస్ పార్టీలో చేరారని దానిని 400 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరినట్టు తప్పుడు ప్రచారాలు చేసుకుంటున్నారని అన్నారు. బలవంతపు పార్టీ ఫిరాయింపులు యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్ లను చేయిస్తే ఆ కౌన్సిలర్లు ఈ ప్రభుత్వానికి ఎమ్మెల్యేకు తగిన బుద్ధి చెప్పారని హెద్దేవా చేశారు. ప్రశ్నిస్తున్న తమపై అక్రమంగా కేసులు చేపిస్తున్నారని అన్నారు. దాడులకు పాల్పడే విధంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లా డుతున్నారని విమర్శించారు దమ్ముంటే మూడు నెలల లో యదగిరీ గుట్ట నుండి రాజాపేటకు ఫోర్ లైన్ రోడ్డు మరియు రాజాపేట లో ఉన్న అన్ని వాగులపై వంతెనలను బ్రిడ్జ లను ఏర్పాటు చేయాలని సవాల్ విసిరారు. ఈ సవాళ్ల స్వీకరించి పనులను ప్రారంభిస్తే మేము కూడా మీకు పాలాభిషేకం చేస్తామని అన్నారు. మంచి చేస్తే కాంగ్రెస్ పార్టీ సపోర్టు ఏ పార్టీకైనా ఉంటుందని చెప్పారు. కానీ టిఆర్ ఎస్ ప్రభుత్వం రాక్షస పాలన పోలీసు వ్యవస్థతో నడిచే గడిల పాలన అని అన్నారు. 100 మందితో రాజాపేట వివేకానంద చౌరస్తా నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి టిఆర్ఎస్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినా దాలు చేస్తూ ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తిని పాండు కాంగ్రెస్ పార్టీ పాముకుట గ్రామ శాఖ అధ్యక్షులు టౌన్ అధ్యక్షులు ఐరన్ నవీన్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుడిసెల శ్రీకాంత్, రంగ నరేష్ ,ఇంజ బాబు ఇంజ కృష్ణ ,చేర్యాల వినోద్, కాకర్ల శ్రీకాంత్, సుధాకర్ కళ్లెం బంటి గౌడ్,నరసాపురం గణేష్ ,వెంకటాపురం బలరాం, నరేష్ ,ఇంజ దాస్ ,మరియు అన్ని గ్రామాల యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పొట్టిమర్రి వద్ద112వ, రోజు దీక్ష

*రాజాపేట, నవంబర్ 29, ప్రభాతవార్త*

రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పా టుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంతగ్రామల ప్రజల దృష్ట్యా గెజిట్ ను విడుదలచేయలని కోరుతూ మంగళవారం 112 వ, రోజు చుట్టు ఉన్న గ్రామ ప్రజల సమక్షనీ లో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలో ఎలాగందుల శ్రీనివాస్, శెట్టి రవి, వొడ్ల కొండ నారాయణ, పూసల శ్రీను, బల్ల కౌసల్యా, కందుకూరు నాగరాజు, బురన్, పాము సత్తయ్య, ఆడేపు శ్రీశైలం, వెంకటేశం ఇమ్మడి శ్రీనివాస్, కళ్లెం భిక్షపతి, గుర్రం సాగర్, బలరాజ్. పాల్గొన్న అన్ని గ్రామాల(జె.ఏ.సి) అఖిలపక్షనాయకులు పాల్గొన్నారు.



# అడపిల్లలకు అపురూప కానుక కళ్యాణలక్ష్మి,షాదిముబారక్



**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 29:**
పేదింటి అడపిల్లలకు సీఎంకేసీఆర్ అందిస్తున్న అపురూప కానుక కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ అని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియాలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో అనుముల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 95 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏర్త్రాంలో లేని విధంగా ఒక్క తెలంగాణ ర్త్రాంలోనే కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెకునఓకకలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సి పాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, ఎడమ కాల్వ మాజీ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, నల్లగొండ సుదాకర్, తహసీల్దార్ మంగా, కూరాకుల వెంకటేశ్వర్లు, కార్యదర్శులు, టౌన్ అధ్యక్షులు, సర్పంచ్‌లు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘ నాయకులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్‌టీ రద్దుతో ఎగుమతులకు ప్రొత్సాహం: జిల్లా అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 29:**
సీఎం కేసీఆర్ రైస్ మిల్లర్ల సీఎస్‌టీ రద్దు ప్రకటించడం ద్వారా ఎగుమతులకు ప్రొత్సాహకరంగా ఉంటుందని జిల్లా రైస్‌మిల్లర్స్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి అన్నారు. మంగళవారం హాలియాలోని అమరవీరుల స్థూపం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డిల చిత్రపటాలకు ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో పాలాభిషేకం నిర్వహించి మాట్లాడుతూ దేశంలోని ఇఒతర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతులను చేర్చే రాష్ట్రం విధించే పన్నును రద్దు చేయడం ద్వారా మిల్లర్లు ఇతర రాష్ట్రాలకు విరివిరిగా ఎగుమతులను చేస్తారని దీంతో రైతులు పండించిన ధాన్యాన్ని అదిక ధరకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఒక వైపు దేశంలోని వివిధ



రాష్ట్రాల మార్కెట్‌లో పోటీని తట్టుకునేందుకు మిల్లర్లకు చేయూతనిస్తుందని, మరో వైపు రైతులు పండించిన సన్న రకం ధాన్యాలను ఎక్కువ మొత్తంలో మిల్లర్లు కొనుగోలు చేయడానికి ముందుకు రావడం ద్వారా రైతుకు గిటుబాటు ధర వస్తుం దన్నారు. సీఎస్‌టీ రద్దు చేయడం పట్ల సీఎం కేసీఆర్‌కు, మంత్రి జగదీశ్‌రెడ్డికి, జిల్లాలోని ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలను తెలియ జేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, మిల్లర్స్ కార్యదర్శి పేలపూడి బాలకృష్ణ, మిల్లర్లు చిట్టిపోలు వెంకటేశ్వర్లు, కరుణా సాగర్, కుక్కడపు రమేష్, సంతోష్, యాదగిరి, యాద ఈదయ్య, హే మంత్, రంజిత్, అమర్, మహేష్, పవన్, శ్రావణ్, కూరాకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల విద్యార్థుల్లోని ప్రతిభ వెలికివస్తుంది: కుందూరు జయవీర్‌రెడ్డి



**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 29:**
క్రీడల వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికివస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఈనెల 19వ తేదీన ఇందిరా గాంధీ 105వ జయంతి సందర్భంగా యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ అధ్వర్యంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి మంగళవారం అయన బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్‌యూఐ అధ్వర్యంలో ఇలాంటి క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కాకునూరి నారాయణగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, జెడ్‌పీటీసీ నందికొంగ రామేశ్వరీ, మట్టారెడ్డి, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, కుందూరు రాజేందర్‌రెడ్డి, సపావత్ పాండునాయక్, మందా నర్సిరెడ్డి, నాగరాజు, మునినాయక్, అంజి, కమతం జగదీశ్‌రెడ్డి, బొంగరాల ఏసురాజు, శ్యాంసుందర్‌రెడ్డి, కోట నాగిరెడ్డి, రత్నం, శ్రీకాంత్, వినయ్, అజ్జు, నర్సింహా, సతీష్, మహేష్, రాజశేఖర్, గోపి, ప్రకాష్, జయకృష్ణ, పెంచలయ్య, కళాశాలల, పాఠశాలల పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ సాధించిన కేసీఆర్

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 29:**



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం కేసీఆర్ నిరాహార దీక్ష ప్రారంభించి 13 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా హాలియాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అమరవీరుల స్థూఫం వద్ద నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణణ రాష్ట్రాన్ని సాధించుకోవడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి న గొప్ప నాయకుడిని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మలిగిరెడ్డి లింగారెడ్డి, వర్ర వెంకట్‌రెడ్డి, అన్నెపాక శ్రీను, నల్లబోతు వెంకటయ్య, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, సురభి రాంబాబు, పోషం శ్రీనివాస్‌గౌడ్, పిడిగం నాగయ్య, ఎన్నమల్ల సత్యం, మట్టారెడ్డి, పంగా లక్ష్మణ్‌యాదవ్, గంగాభవాని, నాగరాజు, శ్రీను, మక్బూల్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహసంబంధాలను నెలకోల్పుతాయి: ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 29:**
క్రీడలు విద్యార్థుల మధ్య స్నేహ సంంధాలను నెలకోల్పుతాయని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం నోముల నర్సింహయ్య వర్ధంతి సందర్భంగా టీఆర్‌ఎస్‌వి అధ్వర్యంలో హాలియాలోని ఎమ్‌సీఎం డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన నియోజకవర్గ బాల, బాలికల కబడ్డి టోర్నమెంట్‌ను అయన ప్రారంభించి మాట్లాడారు. అంతకు ముందు నోముల నర్సింహయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్య



క్రమంలో మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మలిగిరెడ్డి లింగారెడ్డి, వర్ర వెంకట్‌రెడ్డి, అన్నెపాక శ్రీను, నల్లబోతు వెంకటయ్య, కూరాకుల వెంకటేశ్వర్లు, టీఆర్‌ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు పిల్లి అభినయ్‌యాదవ్, పిడిగం నాగయ్య, ఎన్నమల్ల సత్యం, చల్లా మట్టారెడ్డి, పంగా లక్ష్మణ్‌యాదవ్, పిల్లి వెంకటేశ్వర్లుయాదవ్, విజయ్, భానుప్రకాష్, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# అలయ పునర్నిర్మాణానికి విరాళం

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 29:**



అనుముల మండలం పేరూరు గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి పునర్నిర్మాణంలో భాగంగా అలయ అభివృద్ధి కోసం నాగార్జునసాగర్ ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి మంగళవారం 1,00,116 రూపాయల విరాళం అందజేశారు. కమిటీ సభ్యుల సమక్షంలో సీఐ అర్కపల్లి అంజనేయులుకి విరాళం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యడవల్లి సుధారాణి నాగరాజు, గోపనబోయిన లింగయ్య, పసుల పురుషోత్తం, యడవల్లి శంకర్, తోట శేఖర్, బుడిగే పర్వతాలు, బైరు మహేందర్, సంద్ర సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోడుభూముల దరఖాస్తుల పరిశీలన: అర్డీఓ

**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 29 ప్రభాతవార్త**



పోడుభూములకు హక్కు పత్రాల పంపిణికి అందిన దరఖాస్తుల పరిశీలన మంగళవారం మిర్యాలగూడ అర్డీఓ కార్యాలయంలో నిర్వహించారు. అర్డీఓ చెన్నయ్య అధ్యక్షతన డివిజన్‌స్థాయి ఎస్‌డిఎల్‌సి సమావేశాన్ని నిర్వహించగా రెవిన్యూ, అటవీ, గిరిజన అభివృద్ధిశాఖల అధికారులు పాల్గొన్నారు. మండల స్థాయిలో విచారించిన దరఖాస్తులను డివిజన్ కమిటి పునర్విచారణ జరిపినట్లు అర్డీఓ పేర్కొన్నారు. పోడుభూములపై హక్కుల కోసం డివిజన్ వ్యాప్తంగా 66 గ్రామపంచాయతీల నుండి 12337 దరఖాస్తులు అందాయని, విచారణ అనంతరం జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనల నివేదిక సమర్పించినట్లు అయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో దామరచర్ల, అడవి దేవులపల్లి, తిరుమలగిరి(సాగర్) మండలాల ప్రజాప్రతినిధులు, అటవీ, గిరిజన అభివృద్ధి సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ సంస్థ కార్యదర్శిగా చిరంజీవి

**మిర్యాలగూడ రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త**



మానవహక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా లింగంపల్లి చిరంజీవిని నియమిస్తూ ఉత్తర్వుల పత్రాన్ని అ సంస్థ జాతీయ అధ్యక్షులు సింగమాల వెంకటరమణయ్య అందజేశారు. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఖమ్మం, మహబూబాబాద్, నల్లగొండ జిల్లా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా చైర్మన్లు శివయ్య, సంజీవ్, చైర్‌పర్సన్ రేష్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నామ పట్టికల పరిశీలన

**నూతనకల్, నవంబర్ 29, ప్రభాతవార్త:**
2022- 23 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థుల అంతర్జాలంలో నామ పట్టికల నమోదు ప్రక్రియను మంగళవారం మండల కేంద్రంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పరిశీల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నామ పట్టికలు, అడ్మిషన్ నెంబర్స్, సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరిశీలనాధికారులు శివయ్య, భాషిత్, బోసు బాబు, జానకి రాములు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ

*ఆలేరు టౌన్, నవంబర్ 29, ప్రభాతవార్త:*



ఆలేరు నగర పురపాలక కార్యాలయం లో పారిశుద్ధ్య కార్మికులకు 2022-2023 సంవత్సరాలకు సంబంధించిన సబ్బులు, కొబ్బరి నూనె, బెల్లం, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పాలకవర్గం అధ్యర్యంలో మంగళ వారం రోజున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ మారుతి ప్రసాద్ , వైస్ చైర్ పర్సన్ మోరిగాడి మాధవి,కౌన్సిలర్లు . సునిత, ఎర్ర దయమని,బేతి రాములు ,శమంత రెడ్డి, రాయపురం నర్సిం హులు , కందుల శ్రీకాంత్ ,జూకంటి శ్రీకాంత్ ,మేనేజర్ శ్రీధర్ రెడ్డి మరియు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌లో భారీ చేరికలు

*నూతనకల్, నవంబర్ 29, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ పట్టణంలో తుంగతుర్తి శాసనసభ సభ్యుడు గాదరి కిషోర్ కుమార్ నివాస గృహంలో టిఆర్ఎస్‌లో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు టిఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. ఘనంగా పార్టీలో చేరిన వారిలో పాల్వాయి సుమలత నాగయ్య, కొమ్ము మౌనిక శ్రీనివాస్, పాల్వాయి ధనమ్మ మారయ్య, ఎల్లయ్య కృష్ణ విజయ్ ముత్తయ్య వారితో పాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్నటీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య , సీనియర్ నాయకులు బురెడ్డి సంజీవరెడ్డి, గాజుల తిరుమల రావు, మన్నెం రమేష్, ప్రశాంత్ రెడ్డి మాతంగి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీక్ష దివస్

*తుంగతుర్తి, నవంబర్ 29, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ వేడుకలను మంగళవారం టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సీఎం కేసీఆర్ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేపట్టిన దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. తెలంగాణ వచ్చోడు కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో ఉద్యమాన్ని తారస్థాయికి తీసుకువచ్చారని అన్నారు. నాటి దీక్షతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున లేచిందంటూ కేసీఆర్ మడమ తిప్పని పోరాటాన్ని నేతలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గుండ గాని రాములు గౌడ్, ఎంపీటీసీ చెరుకు సృజనా పరమేష్ కటకం వెంకటేశ్వర్లు గొప్పగాని రమేష్ గౌడ్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను అదుకోవడంలో ఫౌండేషన్ ముందుంటుంది

### -కస్తూరి ఫౌండేషన్ ప్రతినిధి కోటయ్యయాదవ్

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 29 ప్రభాతవార్త*



పేదలకు ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను వారి ముంగిటికే చేర్పించి ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు కస్తూరి ఫౌండేషన్ విశేషంగా కృషి ఫౌండేష్ ప్రతినిధులు గుడిపాటి కోటయ్యయాదవ్, మెండె వెంకట యాదవ్‌లు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 20మంది క్రీడాకారులకు రూ.15వేల విలువ గల క్రీడా దుస్తులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసౌండ్‌మైండ్-ఇన్‌ఏసౌండ్‌బాడి అనే నానుడు ప్రకారం విద్యార్థులు శారీరకంగా, మానసికంగా బలంగా ఉంటే ఎంతటి ఉన్నత లక్ష్యాలైనా చేరుకోవచ్చునన్నారు. ఫౌండేషన్ అద్వర్యంలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యాసామాగ్రితో పాటు క్రీడా దుస్తులు, ఫర్నీచర్ అందిస్తున్నట్లు తెలిపారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాల్లో నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు నర్సిరెడ్డి, పిడి జనార్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు గోపికృష్ణ, ముంతాజ్, ప్రవీణ్, సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు జంగా లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత వ్యవసాయంపై దృష్టి సారించాలి

*త్రిపురారం, నవంబర్ 29 ప్రభాతవార్త*



రైతులు తమ అదాయాన్ని పెంచుకునేందుకు మూసపద్ధతిని వీడనాడి అందుబాటులో ఉన్న అధునీక, యాంత్రికరణతో సాగులో సమీకృత వ్యవసాయ పద్ధతులు పాటించాలని కంపాసాగర్ కృషివిజ్ఞానకేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎస్ శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని నీలాయి గూడెంలో కంచి సోమయ్య వ్యవసాయ క్షేత్రంలో పిలిఫ్ఫిన్ సాంకేతిక సహకారంతో అంతర్జాతీయ వరి వ్యవసాయ పరిశోధన సంస్థ సహకారంతో సాగు చేసిన 8రకాల వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు తమకు ఉన్న కొద్ది కమతంలో సాగు విధానం, నీటి యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో నిర్వహించిన సమావేశంలో వారణాసి కేంద్రంగా పనిచేసే అరన్య అగ్రికల్చరర్ అల్టార్‌నేటివ్ ప్రతినిధి పద్మతో కలిసి అయన మాట్లాడుతూ రైతులు భూసారానికి కాపాడుకోవడంతో పాటు నీటి యాజమాన్య పద్ధతులు, పంట మార్పిడి, ప్రకృతి సాగుపై దృష్టి సారించాలన్నారు. పచ్చిరొట్టె ఎరువులను ఉపయోగించి సేంద్రియ సాగు, జీవ వైద్య పద్ధతులు పాటించి స్వయం సమృద్ధి సాధించడంతో పాటు నికర అధాయ లాభాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ భరత్, రాములమ్మ, పల్లవి, రైతులు గజ్జెల సైదిరెడ్డి, ప్రతాప్ నాయక్, కోట నగేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సుబ్రహ్మణ్య కళ్యాణ మహోత్సవం

*శ్రీనివాస్‌నగర్(మిర్యాలగూడ రూరల్), నవంబర్ 29 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవ సేన సుబ్రహ్మణ్యస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం మంగళ వారం వేదపండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారి కళ్యాణం అంగరంగవైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాల నుండి వందలామంది తరలివచ్చిన భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసినట్లు సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణ చౌదరి(బాబి) తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేదపండుతుల మార్గశిర షష్టిని పర్వదినాన్ని పురస్కరించుకొని సుబ్రహ్మణ్య షష్టిగా నిర్వహించినట్లు తెలిపారు. పూజలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కాగా అలయ కమిటి అధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి సత్య నారాయణ, చల్లా శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్‌రావు, బ్రహ్మానందరెడ్డి, నెక్కంటి సుబ్బారావు, లక్ష్మినారాయణ, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీకార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాంబయ్య

*త్రిపురారం, నవంబర్ 29 ప్రభాతవార్త*



సిపిఎం కార్మిక విభాగం సిఐటియు అనుబంధంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర ఉపాధ్యక్షులుగా త్రిపురారం మండలం లోని బెజ్జికల్లుకు చెందిన పోలే సాంబయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయన విలేకర్లతో మాట్లాడుతూ సిఐటియు అధ్వర్యంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభల్లో ప్రతినిధుల సభ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్మికుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తానన్నారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లా సంఘం అధ్యక్షునిగా అయనను రాష్ట్ర కమిటికి ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

### -మిర్యాలగూడ యాదవ సంఘం డిమాండ్

*మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 29 ప్రభాతవార్త*

చర్లపల్లి డివిజన్ కార్పొరేట్ బొంతు శ్రీదేవియాదవ్‌పై ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను మిర్యాలగూడ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, ప్రధానకార్యదర్శి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్‌లు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని, రాజకీయాల్లో ఒకే పార్టీలో ఉంటూ కావాలని వెనుకబడిన వర్గాల పట్ల అగ్రవర్ణాలు వివక్ష చూపిస్తున్నాయి అనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనమన్నారు. కార్పొరేటర్‌పై ఇలా జరిగితే అయన నియోజకవర్గ పరిధిలో ఉన్న సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని, వెంటనే సుభాష్‌రెడ్డి పత్రికాముఖంగా, సామాజిక మాధ్య మాలలో క్షమాపక్షణ చెప్పాలని లేని పక్షంలో వారి ఇంటిని ముట్టడించడానికి సైతం యాదవ సంఘం వెనుకాడదన్నారు.

## పాదర్శకంగా పోడుభూముల సర్వే

*త్రిపురారం, నవంబర్ 29 ప్రభాతవార్త*



గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడుభూములకు పట్టాలిచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, అందులో భాగంగానే రెవిన్యూ, పంచాయతీ రాజ్, అటవీశాఖల అధ్వర్యంలో పోడుభూముల సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ అలివేలుమంగమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని డొంకతండా, కాపువారిగూడెం, లచ్యాతండా, భీష్యాతండాల్లో జరిగిన గ్రామసభల్లో ఎంపిపి అనుముల పాండమ్మతో కలిసి అమె పాల్గొన్నారు. డొంకతండా-96, కాపువారిగూడెం-219, లచ్యా, బీష్మా తండాల్లో 160 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇటి గాదె సైదులు, సర్పంచులు ధనావత్ మంగమ్మకిషన్‌నాయక్, హంజీ, మంగ్తానాయక్, అటవీశాఖాధికారులు గిరిబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి , కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉద్యమంతోనే వ్యవసాయ చట్టాల రద్దు

నల్లగొండ టౌన్, నవంబర్ 29 (ప్రభాతవార్త)



దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యల సాధనకు ఐక్య ఉద్యమాలు నిర్మించి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని ఎఐకెస్ సహాయ కార్యదర్శి డాక్టర్ విజ్జు కృష్ణన్ పేర్కొన్నారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర రెండవ మహాసభలు ముగింపు సందర్భంగా మంగళవారం ఏమారి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అఖిల భారత రైతు సంఘం రానున్న కాలంలో నిర్మాణాత్మకంగా బలిష్టపరిచేందుకు దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం కేరళ రాష్ట్రం తిరుసూర్‌లో అఖిల భారత జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాల మహాసభల సందర్భంగా నాయకులకు దేశంలో బిజెపి ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల కాలంలో అవలంభించిన రైతాంగ వ్యతిరేక విధానాలను చర్చించి నాయకులకు దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. గత ఎన్నికల సందర్భంగా దేశ వ్యాప్తంగా మోదీ రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోదీ సర్కార్ పాలనాతీరుతో దేశంలోని రైతాంగం సంక్షోభంలోకి నెట్టి వేయబడిందని దుయ్యబట్టారు. రైతులకు న్యాయం జరగాలంటే స్వామినాథన్ కమీషన్ సిఫారసులు అమలు చేయాలన్నారు. మోదీ తీసుకువచ్చిన రైతు వ్యతిరేక చట్టాలతో దేశంలో ఇప్పటి వరకు 1.12 లక్షల మంది రైతులు, కార్మికులు ఆత్మ హత్యలకు పాల్పడ్డారన్నారు. రైతు సంఘం సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ శ్రమ దోపిడి నుండి పీడిత ప్రజల విముక్తి కోసం రైతు సంఘం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుందన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో పాలకుల విధానాలతో రైతులు పేదరికంలో మగ్గుతున్నారన్నారు. ప్రభుత్వాల వైఫల్యాలతో రైతాంగం సంక్షోభంలో కూరుకుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, కున్‌రెడ్డి నాగిరెడ్డి ఉన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

చిట్యాల రూరల్, నవంబర్ 29 (ప్రభాతవార్త)



బియ్యం ఎగుమతుల్లో రైస్ మిల్లర్లు చెల్లించాల్సిన సెంట్రల్ సేల్స్ టాక్స్‌కు రద్దు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు తేరటుపల్లి హనుమంతు మాట్లాడుతూ సీఎం కెసిఆర్ సీఎస్టీ బకాయిలు రద్దు చేయడం హర్షణీయమని, ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న నిర్ణయంతో రైస్ మిల్లర్లపై కొంత భారం తగ్గుతుందన్నారు. ఈ బకాయిల రద్దు కోసం ఐదేళ్లుగా వేచి చూస్తున్నామని, నేడు సిఎం కెసిఆర్ నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో పోలా పెద్దయ్య, వనపర్తి వెంకటేశ్వర్లు, వేలుపల్లి శంకరయ్య, పందిరి సత్యనారాయణ, వేలుపల్లి వెంకటేశ్వర్లు, వేలుపల్లి రమేష్, జూలూరు గిరి తదితరులు పాల్గొన్నారు.

## యువత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

చిట్యాల రూరల్, నవంబర్ 29 (ప్రభాతవార్త)

2023, అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్ళ నిండనున్న యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఓటర్ జాబితా జిల్లా పరిశీలకురాలు, రోడ్లు, రవాణాశాఖ అభివృద్ధి ప్రత్యేక కార్యదర్శి విజయేంద్ర బోయి పేర్కొన్నారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని 77, 79వ పోలింగ్ కేంద్రాలను ఆమె మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి సందర్శించారు. పోలింగ్ కేంద్రంలోని అధికారులతో ఓటర్ నమోదు, మార్పులు, చేర్పులపై వచ్చిన ధరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 9 నుండి డిసెంబర్ 9 వరకు జరిగే ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. డిసెంబర్ 3, 4 తేదీలలో నిర్వహించే



ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో బిఎల్‌వోలు నిర్దేశిత సమయం వరకు విధిగా ఉండి ఓటర్ నమోదు, కార్డుల్లో మార్పుల కోసం వచ్చే ధరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, కనగల్ తహసీల్దార్ శ్రీనివాస్, విజయ్‌కుమార్, మల్లిఖార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామకాలు వెంటనే చేపట్టాలి

మునుగోడు, నవంబర్ 29 (ప్రభాతవార్త)



రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షుడు జీడిమెట్ల జానీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో యువకులు, నిరుద్యోగులు పోరాడి బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఉద్యోగ నియామకాలు జరపలేదన్నారు. ఉద్యోగ నియామకాలు లేక రాష్ట్రంలోని నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నాయకులు పులకరం సైదులు, బిజెపి జిల్లా కార్యదర్శి వేదాంతం గోపినాథ్, ఏర్పుల క్రాంతి, కట్కూరి భార్గవ్, ఒడిగ స్వామి, పుల్కరం సందీప్, రామ్‌రెడ్డి, దుబ్బ రాజశేఖర్, కారింగు అనిల్, జుట్టు అనిల్, సముద్రాల వంశీ, గూడూరు చింటు తదితరులు పాల్గొన్నారు.

## జంక్షన్ల అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నల్లగొండ టౌన్, నవంబర్ 29 (ప్రభాతవార్త)

నల్లగొండ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా చేపట్టిన జంక్షన్ల అభివృద్ధి, సుందరీకరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మంగళవారం ఎన్‌జి కళాశాల జంక్షన్, డిఈవో కార్యాలయం జంక్షన్, సుభాష్ విగ్రహ జంక్షన్‌లను సందర్శించారు. ఎన్‌జి కళాశాల వద్ద జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ పనులపై మున్సిపల్ కమీషనర్‌తో చర్చించి పలు సూచనలు చేశారు. అదే విధంగా డిఈవో కార్యాలయం వద్ద జంక్షన్ అభివృద్దిని ఎంత వైశాల్యంలో చేపట్టాలని, భవనాలను ఎంత వరకు కూల్చివేయాల్సి వస్తుందనే అంశాలను పరిశీలించారు. జంక్షన్ల అభివృద్ధి పనులలో వేగం పెంచాలని సూచించారు.



ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కమీషనర్ రమనాచారి, కౌన్సిలర్లు బోయినపల్లి శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు యామ దయాకర్, దండంపల్లి సత్తయ్య, బషీర్, ఎసిపి నాగిరెడ్డి, డీఈలు అశోక్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

కనగల్, నవంబర్ 29 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని రేగట్ట ప్రాంత రైతులు సాగు నీటి కోసం పడుతున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



పేర్కొన్నారు. మంగళవారం సాగునీటి శాఖ అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాళ్లబాయిగూడెం, చెక్‌డాం నుండి ఫీడర్ చానెల్ ద్వారా జిల్లాయిపేట చెరువు నింపితే రేగట్టె గ్రామ రైతులకు నీటి వనరులు అందుతాయని అధికారులు తెలిపారు. ఇందు కోసం అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కరీంపాషా, జడ్పీటీసీ చెట్ల వెంకటేశం, సింగిల్‌విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని యాదయ్య, గ్రామ సర్పంచ్ కదారి కృష్ణయ్య, ఎర్రబెల్లి నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్దం

నల్లగొండ టౌన్, నవంబర్ 29 (ప్రభాతవార్త)



వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళవారం ఎన్‌జి కళాశాల ముందు వైఎస్ఆర్‌టిపి నియోజకవర్గ నాయకులు పర్వతం వేణు ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్దం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ షర్మిల చేస్తున్న ప్రజా ప్రస్థానం పాదయాత్రను ప్రభుత్వం కావాలని అడ్డుకుని విచక్షణారహితంగా భౌతిక దాడులకు పాల్పడుతుందన్నారు. రాష్ట్రంలో షర్మిలకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఇలాంటి పనికిమాలిన పనులు చేస్తున్నారని తెలిపారు. ప్రజాప్రస్థానం పేరుతో ఇప్పటికే 3500 కిలోమీటర్లు పాదయాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న తరుణంలో రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న వైఎస్ షర్మిల మీ ఇలాంటి దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిపి పట్టణ అధ్యక్షుడు దాసోజు శ్రీరాములు, కనగల్ మండల అధ్యక్షుడు మంగినపల్లి కృష్ణ, మేడి అశోక్, జలీల్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

మునుగోడు, నవంబర్ 29 (ప్రభాతవార్త)



ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటలను ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునేందుకు వచ్చిన రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మునుగోడులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి అక్కడ ఉన్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పలు అవకతవకలకు పాల్పడుతున్నారని వారిపై మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే తూకం వేయాలని అధిక తూకం వేస్తే సహించేది లేదన్నారు. ఆయన వెంట డైరెక్టర్ మేకల మల్లయ్య, సీఈవో సురేందర్, సిబ్బంది, రైతులు ఉన్నారు.

# యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



యాదగిరిగుట్ట, నవంబర్ 29 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో, మండల విస్తృత స్థాయి సమావేశన్నీ మంగళవారం టీపీసీసీ మేంబర్-ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి కి చెందిన ముఖ్యర్ల మణి యాదవ్ ఆధ్వర్యంలో సుమారు వంద మంది యువకులు పార్టీలోకి చేరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ టౌన్, మండల నాయకులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, 2వేల కోట్ల తో అభివృద్ధి చేశామని తెలిపిన యాదాద్రిలో చాలా మందికి అన్యాయం జరిగిందని తెలిపారు. యాదగిరిగుట్ట కొండపైకి గత కొన్ని సంవత్సరాలుగా ఆటోలు నడుపుతున్న వారి పొట్ట కొట్టడం చాలా బాధాకరమని ఇక్కడ ఎమ్మెల్యే గా ఉన్న గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మీకు చిత్త శుద్ధి ఉంటే ఆటోలను కొండపైకి ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో యాదాద్రి అభివృద్ధి పెరు మీద 500మంది ఇల్లు కోల్పో యిన వారికి వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిది సంవత్సరాలుగా గుర్తురాని మా కాంగ్రెస్ పార్టీలో గెలిచిన నాయకులు ఇప్పుడు ఎలా గుర్తుకొస్తున్నారని అన్నారు. ఆలేరు లో ఒడిపోతున్నారనే భయంతోనే డబ్బులు పెట్టి ఎరా వేసి మా నాయకులను కొంటున్నారని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లో ఇప్పుడు ఎలక్షన్స్ నిర్వహించిన మా కాంగ్రెస్ పార్టీలో పన్నెండు సీట్లు పక్క గెలుస్తామని చెప్పారు. యాదగిరిగుట్ట మండలం, టౌన్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత ఉత్సాహంతో పని చేయాలని కోరారు. యాదగిరిగుట్ట లో ఎమ్మెల్యేపై పూర్తి స్థాయిలో వ్యతిరేకత ఉందని, రాబోవు రోజుల్లో మీకు ప్రజలు బుద్ధి చెపుతారని తెలిపారు. కేటీఆర్ సమక్షంలో చేరిన కౌన్సిలర్లు ఇద్దరు ఇంతకు ముందుకే మాతోనే ఉన్నారని, ఇంకా ఇద్దరు కౌన్సిలర్లు కూడా మాతో వస్తారని తెలిపారు. గ్రామాల్లో గ్రామశాఖలు పట్టుకొమ్మలని తెలిపారు. టౌన్‌లో మరో కొత్త కమిటీ తో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు, నాయకులకు నేను అండగా ఉంటానని, ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా నేను అదుకుంటానని తెలిపారు.

# జ్యూరిస్ట్ అవార్డును అందుకోవడం గౌరవంగా ఉంది

## న్యాయవాది మాతంగి సురేష్



దేవరకొండ, నవంబర్ 29, ప్రభాతవార్త:

దేవరకొండకు చెందిన న్యాయవాది మాతంగి సురేష్ జ్యూరిస్ట్ అవార్డు (న్యాయ విజ్ఞాన వేత్తల పురస్కార అవార్డు)ను అందుకున్నారు, శనివారం హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నందా, జస్టిస్ వామన రావు, జస్టిస్ బి. చంద్రకుమార్ చేతుల మీదుగా ఈ అవార్డును ప్రధానం చేసినట్లు మంగళవారం తెలిపారు, 73 ఏళ్ల పూర్తి చేసుకున్న భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ లక్ష్య సాధనలో విధులు నిర్వహిస్తూ, స్ఫూర్తిదాయకంగా సామాజిక సేవలు అందిస్తున్నందుకు, న్యాయ విజ్ఞాన వేత్తగా గుర్తించి, జ్యూరిస్ట్ అవార్డులను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు, ఈ సందర్భంగా న్యాయవాది సురేష్ మాట్లాడుతూ జ్యూరిస్ట్ అవార్డును అందుకోవడం గొప్ప గౌరవంగా ఉందన్నారు, ఈ అవార్డు సమాజంపై తన బాధ్యతను మరింత పెంచిందని, డాక్టర్ బాబా సాహెబ్ భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను భంగం కలిగించినట్లయితే వారిపై వాదించాల్సిన అవసరం ఉందని అన్నారు, అన్యాయంగా ఎవరైనా బాధపడినట్లయితే సహాయం కొరకు తనను నేరుగా సంప్రదిస్తే, కోర్టు ద్వారా తన వంతు పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు, ఈ అవార్డును అందుకున్న న్యాయవాది సురేష్ ను పలువురు అభినందించారు,

# సుబ్రహ్మణ్యేశ్వర షష్టి సందర్భంగా రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



యాదగిరిగుట్ట, నవంబర్ 29, ప్రభాతవార్త

యాదాద్రి బువనగిరి జిల్లా కాచారం (కైలాసపురం) లో మార్గశిర మాసం ప్రథమ మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర షష్టి సందర్భంగా రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు అధ్యాత్మిక ధార్మిక జాతీయ ప్రబోధకులు వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శివ సాయి ఎంటర్ప్రైజెస్( అంబికా దర్బార్ బత్తి డిస్ట్రిబ్యూటర్ ) హైదరాబాద్ సముద్రల ఆంజనేయులు వారి కుమారులు పాల్గొని కైలాసపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంకు సంవత్సరం సరిపడ పూజ సామాగ్రి బహుకరణ అందజేయడం జరిగింది. అనంతరం పోలిశెట్టి అభిషేక్, భవాని కెనడా దంపతులు, బుస్సా సురేష్ జ్యోతి అమ్మవారికి ఒడిబియ్యం ముత్తైదులకు పసుపు బొట్టు సమర్పిచి, మొక్కు చెల్లించుకున్నారు. కి శే బీజ్జల గౌరయ్య, సిద్ధమ్మ, శేషయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు నాగరాజు శ్యాంసుందర్ వీరేశం అమర్ నాథ్ ఆలయంలోని కైలాస అన్నపూర్ణ సత్రానికి ఫ్యాన్లు డైనింగ్ టేబుళ్లు, కుర్చీలు దేవాలయానికి సమర్పించారు. బాలకిషన్ ధన లక్ష్మి (శ్రీ బాలాజీ మెడికల్ డిస్ట్రిబ్యూటర్) నివాసుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాచారం హైదరాబాద్ జీవన్ కంపెనీ యజమాని కే.నర్సింహా గౌడ్, బుస నాగభూషణం నవీన్ కళ, బుస్సా సురేష్ జ్యోతి, సముద్రాల ఆంజ నేయులు శోభారాణి, కొంగర కలాన్ గౌడ్ కొంగర గణేష్ గౌడ్, నీల వెంకటేష్ గౌడ్ రత్న, తాళ్ల దర్శన్ గౌడ్, శ్రీకాంత్ అంజలి, బచ్చు గణేష్ జీవన్ ఫ్యాక్టరీ నాచారం కౌడన్య అంకటి వెంకటేష్, తేలు కుంట కృష్ణమూర్తి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# మండల ఏర్పాటు కోసం తిరుపతిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జేఏసీ

రాజాపేట , నవంబర్ 29, ప్రభాతవార్త

రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా. ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంత గ్రామల ప్రజల దుష్ట గెజిట్ ను విడుదలచేయలని.కోరుతు జేఏసీ సభ్యులు 112 వ రోజున మంగళవారం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని.శ్రీనివాస మంగాపురం లోనీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని శ్రీ స్వామివారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా.దర్శించుకోవడం జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీబాలాజీ రంగాచార్యులు మురళి.అర్చక స్వామి వారికి రఘునాథపురం మండల సాధన గురించి.జేఏసీ సభ్యులు వారికి తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు శ్రీ స్వామివారికి రఘునాథపురం మండలం కావాలని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి విన్నవించడం జరిగింది.ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు జరిపించారు.రఘునాథపురం మండలం త్వరలో ఏర్ప డుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు చిన్న గౌరాయపల్లి ఉపసర్పంచ్ ఉప సర్పంచుల ఫోరం జనరల్ సెక్రెటరీ గంజి పాండురంగం, రఘునాథపురం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులు సామల భాస్కర్,నల్ల పాండు,వార్డు సభ్యులు కొంగరి రాజు,ఎక్కల్ దేవి చంద్రశేఖర్,నల్ల అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ నాయకుల సవాల్ స్వీకరించి గాంధీ విగ్రహం వద్దకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

రాజాపేట, నవంబర్ 29 ప్రభాతవార్త



యాదగిరిగుట్ట నుంచి రాజపేట వరకు ఫోర్ లైన్ రోడ్ కొత్త రోడ్ వేయాలని అలాగే రాజాపేట మండలంలో ఉన్న కాల్వపల్లి పొట్టి మరి వాగుపై వంతెనను బేగంపేట రేణిగుంట మధ్యలో ఉన్న వాగు వంతెనను కురారం వంతెనను దూసలవాగు వంతెనను మరియు రాజపేట లో ఉన్నటువంటి అన్ని వాగులపై వంతెనలు నిర్మించాలని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్ డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ నాయకుల సవాల్ స్వీకరించి తాము మహాత్మా గాంధీ చౌరస్తాకు వచ్చినట్లు నరేష్ చెప్పారు. టిఆర్ఎస్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఐలయ్యకు అను కూలంగా నినాదాలతో ర్యాలీ కొనసాగింది నాలుగు లైన్లో రోడ్డు పూర్తి బ్రిడ్జిల నిర్మాణం వెంటనే చేపడితే కామే టిఆర్ఎస్ తరఫున ప్రచారం చేయ నున్నట్లు నరేష్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైయస్సార్ టిపి అధ్యర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

ఆలేరు టౌన్, నవంబర్ 29, ప్రభాతవార్త:



వైస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైస్ షర్మిల పాదయాత్ర బస్సు పై పెట్రోల్ పోసి నిప్పంటించడంతో కెసిఆర్ పెద్దిసుదర్శన్ రెడ్డి, ల ఆలేరు వైస్సార్ అసెంబ్లీ కోఆర్డినేటర్ గ్యార నరేష్ అధ్యర్యంలో స్థానిక రైల్వే గేట్ ఆవరణంలో దిష్టిబొమ్మలు దహనం చేసి,రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వైస్ షర్మిల తెలంగాణ రాష్టంలో ముఖ్యమంత్రి ఇవ్వు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచిపోయి ప్రజల సమస్యలను గాలికి వొదిలి కళ్ళ బొల్లి మాటలు చెప్తున్నా కెసిఆర్ మాటలు నమ్మొద్దని తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకొనుటకు తెలంగాణ రాష్ట్రం లో ప్రజాప్రస్థానం పాదయాత్ర చేస్తుంటే జీర్ణించుకోక.ప్రజలనుండి వైస్సార్ తెలంగాణ పార్టీ కి అధినేత్రి వస్తున్న ఆధారనను చూసి తట్టుకోలేక పాదయాత్ర బస్సుపై పెట్రోల్ పోసి తగులపెట్టడం బాధాకరానికి తెలిపారు. ఈ కార్యక్రమం లోఆలేరు మండల అధ్యక్షుడు కొత్తోజు నర్సింహాచారీ యాదగిరి గుట్ట మండల అధ్యక్షులు కమలాకర్‌సంతోష్ రెడ్డిమైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు జనిమియా పట్టణ ప్రధాన కార్యదర్శి రగాళ్ళ విజయ్ కొంపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నియామకాలు వెంటనే చేపట్టాలి

నాంపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బిజెవైఎం రాష్ట్ర ప్లానింగ్ కమిటీ కన్వీనర్ పిన్నింటి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో యువకులు, నిరుద్యోగులు పోరాడి బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఉద్యోగ నియామకాలు జరపలేదన్నారు. ఉద్యోగ నియామకాలు లేక రాష్ట్రంలోని నిరుద్యోగులు తీవ్ర ఇబ బ్బందులు ఎదుర్కొంటున్నా రన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సింగారం గిరి, బిజెవైఎం మండల అధ్యక్షుడు చల్లమల్ల కాంతారెడ్డి, శ్రీనివాస్ ప్రజాపతి, మేకల శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు శివగౌడ్, రంజిత్, వెంకన్న, శంకర్, లింగస్వామి, శ్రీకాంత్‌గౌడ్, శేఖర్, కామిశెట్టి వెంకటేష్, సైదులు, కిరణ్, శ్రీను, సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌లను దొంగలిస్తున్న దొంగలను అరెస్ట్ చేసిన చివ్వేంల పోలీసులు

## ట్రాక్టర్లను దొంగిలిస్తున్న ఘరానా దొంగలు అరెస్ట్

*సూర్యాపేట, నవంబర్ 29, ప్రభాతవార్త:*



ట్రాక్టర్‌లను దొంగలిస్తున్న ఘరానా దొంగలను అరెస్ట్ చేసిన సంఘటన ఛివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మంగళవారం ఛివ్వేంల పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ నాగభూషణం మాట్లాడుతూ. మంగళవారం ఉదయం హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి వల్లభాపురం గ్రామ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు 02 ట్రాక్టర్ల ట్రాలీలతో అనుమానాస్పదంగా కనిపించడంతో వారి వద్దకు వెళ్లగా పారిపోవుటకు ప్రయత్నించడంతో 1. దండుగుల శ్రీరాములు, 2. ఒర్సు రవి లను పట్టుకున్నట్లు తెలిపారు. వారిని విచారించగా వీరితో పాటు ఒర్సు ఏడుకొండలు, సంపంగి నవీన్, సంపంగి యాదగిరి, దండుగుల నరసింహులు, సంపంగి రాజశేఖర్ ఉన్నట్లు విచారణలో తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసలై జల్సాలో అలవాటు పడి సుఖంగా డబ్బు సంపాదించుకుందామని నిర్ణయించుకొని హైదరాబాద్, అబ్దుల్లాపూర్మెట్, వనపర్తి జిల్లా కొత్తకోట, సూర్యాపేట జిల్లా కుడకుడ ప్రాంతంలో ట్రాక్టర్లను దింగతనం చేసి ఉండ్రుగొండ ప్రాంతంలో గల క్వారీల వెనుక గల ఖాళీ ప్రాంతంలో ఉంచి వాటిని వేరే ప్రాంతంలో అమ్ముకుంటున్నట్టు తెలిపారు. ఈ కేసులో ఇంకా ఐదు గురిని పట్టుకోవాల్సి ఉందని మొత్తం నాలుగు ట్రాక్టర్లు సుమా రు 20 లక్షల రూపాయలు విలువ ఉంటుందని తెలిపారు. ఈట్టి కేసులు చేదించిన సిఐ సోమ్ నారాయణ సింగ్, ఎస్సై విష్ణుమూర్తి, ఎస్సై 2 మధు, హెడ్ కానిస్టేబుల్ ఎన్ శ్రీనివాస్ కానిస్టేబుల్ శ్రీధర్, హోంగార్డ్ నిరంజన్, సైదులులను పోలీస్ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ సోమ్ నారాయణ సింగ్,ఎస్సై విష్ణు, ఏఎస ఐలు వెంకన్న, రత్నం, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత

## ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

*దేవరకొండ, నవంబర్ 29, ప్రభాతవార్త:*



దేవరకొండ పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు, మంగళ వారం పట్టణంలోని 9వ వార్డులో రూ. 10 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు, మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేసి, ఆదర్శ మున్సిపాలిగా తీర్చిదిద్దుతానని తెలిపారు, రోడ్డు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు, ప్రజల సహకారంతో మరింత సుందర పట్టణంగా తీర్చిదిద్దుకొని భవితరాలకు అద్భుతమైన పట్టణంగా అందించడం సాధ్యమవుతుందని అన్నారు, రాష్ట్రంలో అన్ని పట్టణాలు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని తెలిపారు, పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, రైతుబంధు అధ్యక్షుడు శిరందాస్ కృష్ణయ్య, స్థానిక కౌన్సిలర్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రహత్ అలీ, కమిషనర్ వెంకటయ్య, టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, ఏఈ రాజు, పంచాయతీ రాజు ఏఈ శంకర్, బొడ్డుపల్లి కృష్ణ, హనుమంతు సాయి చంద్ర, వివిధ వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు,

# మంత్రి సమక్షంలో కాంగ్రెస్ సర్పంచ్ టిఆర్ఎస్‌లో చేరిక

*తుంగతుర్తి , నవంబర్ 29, ప్రభాతవార్త:*



రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి హైదరాబాదులోని నివాసంలో తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో మండల పరిధిలోని సంగెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచి ఏశమల సుశీల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మంత్రి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆమెను ఆహ్వానించారు. ఈ వేరకు ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తనతోపాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. సర్పంచ్ ఆధ్వర్యంలో పలువురు పెద్ద ఎత్తున. కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఏశమల్ల సామెల, సృజన్, సుదీర్ , శ్రీను , ప్రశాంత్ ,రామచంద్రు, శ్రీనివాస్ ,దుబ్బాక విజయ్, కలకోట్ల వెంకటేష్, రవి, పానగంటి మల్లేష్, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుజ్జ యుగేందర్ రావు , మండల పార్టీ అధ్యక్షులు సీతయ్య ,పి ఎ సి ఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, మండల నాయకులు గుండగాని రాములు గౌడ్, ఎంపీటీసీ కలకోట్ల ఎలేజర్, మల్యాల రాములు, జటంగి రవి,జటంగి మల్లయ్య , ఏశమల్ల బాలరాజు, సుధాకర్, దుబ్బాక కిరణ్ , చెడిపాక వెంకన్న పాల్గొన్నారు.

# కార్మికుల పట్ల ప్రభుత్వాల నిరంకుశ ద్వారని విడనడాలి

*పెన్‌పహాడ్, నవంబర్ 29, ప్రభాతవార్త:*



కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ద్వారని విడనాడాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ క్రిష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని అనాజిపురం, అన్నారం గ్రామాలలో గ్రామీణ హమాలి సమావేశంలో పాల్గొని మాట్లాడారు గ్రామీణ హమాలీలకు ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నిర్వహించాలని ప్రమాద బీమా వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి ప్రభుత్వం ద్వారా వారికి గుర్తింపు కార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చాలీసాలని కూలితో కుటుంబాని పోషించలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఒకపక్క గ్యాస్ పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచి కార్మికులు పై మోయలేని భారాన్ని మోపుతుంది వారికి ప్రభుత్వ నుండి ఏ సహకారం లేకపోగా వారు బతుకులు దీన స్థితిలో ఉన్నాయి మరొక పక్క కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేస్తూ వారి హక్కులను హరిస్తూ ఉన్నాయి. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికులను బానిసలుగా చూసే పరిస్థితి తెచ్చింది కావున వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంటి స్థలాలు లేనివారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికుల పక్షాన సిఐటి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఒగ్గు శ్రీను, భీమపంగి వెంకన్న హమాలి మేస్త్రిర్లు, లక్క పాక శివ ,బంటు.వెంకన్న, బొమ్మ కంటి రాంబాబు, నకరికంటి బిక్షం, ముత్తయ్య లక్క పాక, నాగయ్య, మామిడి సాయి, మామిడి ప్రశాంత్, నూకల జానయ్య, విజయ్, తండు సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా...

## నిర్లక్ష్యం చేస్తున్న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు

*ఆలేరు టౌన్, నవంబర్ 29, ప్రభాతవార్త:*



ఆలేరు నగర పురపాలక 6వ వార్డు బహదూర్‌పేటలో ప్రభుత్వ భూములను కబ్జా గురివుతున్నాయి అని బహదూర్ పేట వార్డు ప్రజలు తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహ సీల్దార్ ఇద్రిస్ వార్డు ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గతంలో గ్రామపంచాయతీ ఉన్న బహదూర్ పేట ను స్థానిక ఎమ్మెల్యే నూతన మున్సిపాలిటీలో 6వ వార్డు గా విలీనం కావడంతో 103, సర్వే నెంబర్లు గల స్మశాన వాటికలు మరియు 71 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూములలో ఇష్టానుసారంగా కబ్జాకు గురైన విషయాన్ని రెవిన్యూ, మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న స్పందించడం లేదని వాపోయారు. అధికారులు స్పందించక పోవడం, ఏంటి అని విడ్డూర పోయారు. అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నామని తెలిపారు .ఈ కార్యక్రమం లో వట్టిపల్లి సిద్దిరాజు, కుండే నర్సయ్య, వస్పరి బాలయ్య, సంపత్ కుమార్, కుళ్ళ శ్రీశైలం, సంగి నాగరాజు, సంగి నవీన్ తదితరులు పాల్గొన్నారు

# బస్సు రద్దుతో ఉద్యోగస్తుల కష్టాలు

*తుంగతుర్తి, నవంబర్ 29, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి సూర్యాపేట నుండి 9 గంటలకు ఉన్న అద్దె బస్సును రద్దు చేయడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 10 గంటల వివిధ కార్యాలయాలకు చేరుకోవలసిన ఉద్యోగస్తులు ఎలాంటి సమాచారం లేకుండానే 9 గంటల బస్సును రద్దు చేయడంతో విధులకు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నారు. గతంలో 9 గంటలకు ఉప్పల్ బస్సు వెలుగు పెళ్లి తుంగతుర్తి మీదుగా ఉప్పల్ వెళ్ళేది. బస్సు ఇటీవల రూటు మార్పులో భాగంగా దాన్ని తొలగించారు దీంతో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగస్తులు బస్సు లేకపోవడంతో ప్రైవేటు ఆటోలను ఆశ్రయిస్తుండటంతో నాన ఇబ్బందులు పడుతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే ఎనిమిది గంటలకు బస్సు ఉంది కదా దానికి వెళ్ళండి అంటూ సమాధానం చెబుతున్నారు. సూర్యాపేట నుండి 8 గంటల తర్వాత 11:30 కు బస్సు ఉంది ఆ మధ్యలో బస్సు లేకపోవడంతో ఉద్యోగస్తులు నానా తిప్పలు పడుతూ ఆటోలను ఆశ్రయిస్తున్నారు. సూర్యాపేట నుండి తుంగతుర్తి కి ఒకటే బస్సు నాలుగు ట్రిప్పులుగా నడుపుతున్నారు. ఎప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి సూర్యాపేట నుండి 9 గంటలకు బస్సు నడపాలని ఉద్యోగస్తులు కోరుతున్నారు.

# షర్మిల అరెస్టు టిఆర్ఎస్ దిగజారుడుతనానికి నిదర్శనం

*పెన్‌పహాడ్, నవంబర్ 29, ప్రభాతవార్త:*



షరిమల అరెస్టు టిఆర్ఎస్ పార్టీ దిగజారుడుకు నిదర్శనమని మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు తాడోజు జనార్ధన చారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేఖర్లతో మాట్లాడుతూ ప్రశాంతంగా ఎటువంటి అలజడి లేకుండా నర్సంపేటలో జరుగుతున్న పాదయాత్రలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అలజడి సృష్టించి బస్సును తగలబెట్టడం షర్మిల కారు అద్దాలు పగలగొట్టడం టిఆర్ఎస్ పార్టీ హేహమైన చర్య అని అన్నారు. జరిగిన విషయంపై నీరసన తెలియజేయాడానికి ప్రగతి భవన్ కు వెళ్తున్న షర్మిలను ఎస్ఆర్ నగర్ లో పోలీసులు అరెస్టు చేయడం లాటి చార్జి చేయడం చాలా దారుణమని రానున్న రోజుల్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. షర్మిల పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి టిఆర్ఎస్ నాయకుల్లో గుబులు పుడుతుందని హెద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని తెలిపారు ఈకార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలి

కేతేపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త



రైతులు వరి సాగులో తడి, పొడి నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని స్వామి వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ సీఈవో ఎండి గౌస్‌మియా పేర్కొన్నారు. మండల పరిధిలోని చీకటిగూడెం గ్రామంలో సంస్థ ఆధ్వర్యంలో రైతులకు వరి పంటలో నీటి యాజమాన్యంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. తడి, పొడి సాగు నీటి యాజమాన్యం ద్వారా 15 నుండి 30 శాతం నీటి వినియోగం తగ్గడంతో పాటు కాలుష్య కారకమైన మీథేన్ వాయువు విడుదలను నివారించ వచ్చన్నారు. ఈ పద్ధతి ద్వారా వరి పంటలకు దోమపోటు రాదని, వరి పైరు గాలికి, వర్షాలకు పడిపోకుండా ఉంటుందన్నారు. రైతులంతా ఈ విధానాన్ని వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట వెంకటేశ్వర రావు, ఎంపిటిసి నర్మద, కోఆప్షన్ సభ్యులు కోట పూర్ణచందర్‌రావు, రైతులు రామనాథం, పూర్ణచందర్‌రావు, వెంకటయ్య, లింగయ్య, సుంకరి వెంకన్నలతో పాటు సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామికి 103 తులాల వెండి బహుకరణ

చండూరు టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త



స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారికి మంగళవారం మండల పరిధిలోని చామలపెల్లి సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముడిగ ఎర్రన్న 103 తులాల వెండిని బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఆయనను ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు రాయిరాల నగేష్, కోమటి వీరేశం, రాపోలు నారాయణ, గంజి వెంకటేశం, ఏలే సుధాకర్, తిరందాసు ఆంజనేయులు, భజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీ ఆకస్మిక తనిఖీ

మునుగోడు, నవంబర్ 29 ప్రభాతవార్త



స్థానిక పోలీస్ స్టేషన్‌ను మంగళవారం నల్లగొండ డిఎస్పీ నర్సింహారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం నేరాల నియంత్రణపై పోలీస్ సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు సిఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐ దేవిరెడ్డి సతీష్‌రెడ్డి, ఎఎస్ఐ ఫరీద్ అహ్మద్, సైదులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపిడివోకు శుభాకాంక్షల వెల్లువ

మునుగోడు, నవంబర్ 29 ప్రభాతవార్త



మునుగోడు నూతన ఎంపిడివోగా భాధ్యతలు చేపట్టిన ఎ. జానయ్యను మంగళవారం కార్యా లయంలో సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుర్రం సత్యం సర్పంచ్‌లతో కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుమలత, కోఆప్షన్ సభ్యులు ఎండి రఫీక్, సర్పంచ్‌లు గజ్జెల బాలరాజుగౌడ్, పంతంగి స్వామి, జెనిగల మహేశ్వరి సైదులు, వనం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ అభివృద్ధే నా లక్ష్యం: ఎమ్మెల్యే

చండూరు రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త



చండూరు మున్సిపాలిటీ అభివృద్ధే నా లక్ష్యమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెంవేరుసా_్తనని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పేరొ ్కనా ్నరు. మంగళవారం స్థానిక భవాని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. చండూరులో ప్రస్తుతమున్న ఆరు పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా మారుస్తామని, ఇప్పుడున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనంగా ఆరు గదులు నిర్మిస్తామని తెలిపారు. రోడ్డు విస్తరణ చేపట్టడంతో పాటు డ్రైనేజి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో చండూరు మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దామన్నారు. ఇళ్ల స్థలాలు ఉండి ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాల కోసం ఎవరికీ లంచం ఇవ్వద్దని మధ్య వర్తులను ఆశ్రయించవద్దని సూచించారు. చండూరులో కోర్టు ఏర్పాటుకు ఉన్న అవకాశాలను, మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అంగడిపేటలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అంగడిపేటలో ఉన్న ప్రభుత్వ భూములను ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామన్నారు. పట్టణంలోని చౌరస్తాకు సమీపంలో ఉన్న సీతారామచంద్రస్వామి ఆలయానికి సంబంధించిన ఎకరం భూమిలో సమీకృత మార్కెట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. సాధారణ ఎన్నికలకు తక్కువ సమయం ఉందని, ఈలోపే అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నదే తన కోరిక అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న, కమీషనర్ మణి కరన్, మారె ్కట్ కమిటీ చైర్మన్ గుర్రం మాధవి వెంకటరెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి వెంకన ్న, చిలుకూరి రాధిక శ్రీనివాస్, మంచుకొండ కీర్తి సంజయ్, అనంతగ మంగమ్మ గిరిధర్, కొండ్రెడ్డి యాదయ్య, మహిళా సంఘాల అధ్యక్ష, కార్య దర్శులు, వార్డు కమిటీ మెంబర్లు, టిఆర్ఎస్ నాయకులు పున్న సైదులు, సంఘపు శ్రీనివాసులు, దోటి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# నల్లగొండ మున్సిపాలిటీ అభివృద్ధిపై సీఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి

నల్లగొండ టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త



నల్లగొండ మున్సిపాలిటీ అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ద్వారా పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకుంటున్నారని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు. ఉదయ సముద్రం అభివృద్ధికి రూ. 20 కోట్లు మంజూరయ్యాయని వివరించారు. అత్యంత సుందరంగా కళాభారతిని రూ. 40 కోట్లతో 20 రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. 565 జాతీయ రహదారి పనుల విస్తరణ కార్యక్రమాల్లో భాగంగా పానగల్లు ఫ్లై ఓవర్ మర్రిగూడ దగ్గర జంక్షన్ వద్ద రూ. 48 కోట్లతో టెండర్లు పిలవడం జరిగిందన్నారు. నల్లగొండ రోడ్ల అభివృద్ధితో పాటు ఆయా వార్డుల అభివృద్ధి విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు వివరించడం జరిగిందని,, రెండు దఫాలలో అన్ని వార్డుల అభివృద్ధి కోసం నిధులను కేటాయించడం జరుగుతుందని సిఎం తెలిపారు. బిజెపి ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ మాట్లాడుతూ హరితహారం నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటుతున్నారు తప్ప వాటి సంరక్షణ కోసం చర్యలు చేపట్టడం లేదని అన్నారు. ఇందిరమ్మ కాలనీ రాజీవ్ గృహకల్ప తాగు నీరు రావడం లేదని మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు. మున్సిపాలిటీ కొన్న కొత్త ట్రాక్టర్లకు రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. పెన్షన్లలో అవకతవకలు జరిగాయని, వీటిపై విచారణ జరిపించాలన్నారు. మున్సిపాలిటీ ఆస్తులైన ప్రకాశం బజార్ మడిగలను కాపాడుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రమణాచారి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు

# శిథిలావస్థ భవనంతో విద్యార్థులకు ముప్పు

మర్రిగూడ, నవంబర్ 29 ప్రభాతవార్త



శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనంలో విద్యార్థులకు ముప్పుగా ఉందని, శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని తమ్మడపల్లి సర్పంచ్ కొట్టం మాధవి రమేష్ యాదవ్ అన్నారు. మంగళవారం గ్రామంలోని శిథిలావస్థకు చేరిన పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంబంధిత అధికారులకు నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపినట్లు తెలిపారు. సర్వే నెంబర్ 3లో ఉన్న గ్రామ కంఠం ఖాళీ స్థలంలో పాఠశాల భవన నిర్మాణం కోసం గ్రామపంచాయితీ సభ్యుల తీర్మానాన్ని కూడా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎండి రజాక్, కార్యదర్శి శిరీష తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగ భృతి ఇవ్వాలి

కేతేపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షుడు జటంగి సైదులు ఆధ్వర్యంలో తహసీల్దార్ దివ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో యువకులు, నిరుద్యోగులు పోరాడి బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఉద్యోగ నియామకాలు జరపలేదన్నారు. ఉద్యోగ నియామకాలు లేక రాష్ట్రంలోని నిరుద్యోగులు తీవ్ర ఇబ ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు ఐతగోని అనిత, జిల్లా నాయకులు తాడోజు నర్సింహచారి, జటంగి రామచంద్రయ్య, మంగ సతీష్, పరశురాములు, చినేని జానీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖబర్దార్ తెరాస నాయకుల తీరుమార్చుకోవాలి

*నెల్లికుదురు,నవంబర్ 29,ప్రభాతవార్త*

ఖబర్దార్ తెరాస నాయకుల తీరుమార్చుకోవాలని వైఎస్సాఅర్ తెలంగాణ పార్టీ మహాబూబాబాద్ జిల్లా యూత్ విభాగం అద్యక్షులు గుగులోతు



రామునాయక్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో వైఎస్సాఅర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలపై నర్సంపేట నియోజకవర్గంలో సంస్కారం తెలియని తెరాస నాయకులు దాడికి పాల్పడాన్ని నీరసిస్తూ పార్టీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....తెలంగాణ ప్రజల ప్రజా సమస్యలను తెలుసుకోవడం కోసం అధినేత్రి షర్మిల చేస్తున్న ప్రజాప్రస్థాన యాత్రను చూసి తట్టుకోలేక కొంతమంది తెరాస దుండగులు అడుగడుగా ఆందోళనలు కలిగించిడం,బస్సుకు నిప్పంటించడం,ప్లెక్సిలు కాల్చివేయడం తెరాస నాయకుల పిరికిమాలిన చర్యగా చూస్తున్నామన్నారు.ప్రజల్లో షర్మిలకు పెరుగుతున్న ఆధరణను చూసి ఓర్వలేకనే ఈలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు.ఇప్పటికైన తెరాస నాయకులు షర్మిల వలే జనంలో ఉండాలని,గుండాలుగా ఈలాంటి చర్యలకు పాల్పవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాకుబ్, వెంకటేష్,సంతోష్,పవన్,చక్రు,తౌర్య,సుమన్,యాకన్న పాల్గొన్నారు.

## అభూములను.. ఎస్సీలకే ఇవ్వండి,

### సాధ్యం కాకుంటే ఫారెస్టుకే ఉంచండి

### చిన్ననాగారం గ్రామసభ తీర్మాణం

*నెల్లికుదురు,నవంబర్ 29,ప్రభాతవార్త :*

మండలంలోని చిన్ననాగారం అటవీ,రెవిన్యు శివారు భూముల్లో పోడు చేసుకుంటున్న చిన్ననాగారం ఎస్సీలకే హక్కు పత్రాలు ఇవ్వాలని,సాధ్యం కాని యేడల ఫారెస్టు భూములుగానే ఉంచాలని మంగళవారం చిన్ననాగారం



గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి అధ్యతన జరిగిన గ్రామసభలో గ్రామస్తులు తీర్మాణం చేశారు.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ....రెవిన్యు అధికారులతో కుమ్మకై ఇప్పటికే కొందరు వ్యక్తులు విలువైన ఆటవి భూములను పట్టాలుగా చూపిస్తూ వందల ఎకరాలు సాగుచేసుకుంటున్నారని,కానీ గ్రామంలోని ఎస్సీలు మాత్రమే నిరుపేదలుగా మిగిలిపోయారని,ఎస్సీలు పోడుకోసం చదును చేసుకున్న భూములకు ప్రభుత్వం వెంటనే హక్కు పత్రాలు మంజూరి చేయాలని కోరారు.ఒకవేళ సాధ్యం కాని పక్షంలో ఆటవీ పరిరక్షణలో బాగంగా ఫారెస్టు భూములుగానే ఉంచి మొక్కల పెంపకం చేపట్టాలని ప్రభుత్వంను,ఆటవి అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్ ,బైరుహరిప్రసాద్, బైరు మంజుల,బద్రయ్యగౌడ్,బత్తిని యాదగిరి,తూల్ల యాకయ్య,మద్దెల కరుణాకర్,బైరు అశోక్,పంచాయతీ కార్యదర్శి గణేష్,చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## హామాలీ కొరతతో ఇబ్బందులు పడుతున్నాం

*నెల్లికుదురు,నవంబర్ 29,ప్రభాతవార్త*

ప్రస్తుతం వరిధాన్యం కొనుగోలు నడుస్తున్నందున రైతుల వరిధాన్యంను కాంటాలు పెట్టడానికి హమానీలు లేకపోవడంతో ఇబ్బందులు పడ్తున్నామని



,దీనికి కారణమైన ఇసుక రవాణా నిలిపివేయాలని మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెందిన మహిళా సంఘాల సభ్యులు తాళ్ళ అనిత,సరళ,కవిత, భవాణి,పెరుమాండ్ల రవి,శ్రీను,వెంకన్నలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కూలీలు ఇసుకపనికి వెళ్ళకుండా ఇసుకరవాణాను నిరోదించడానికి ఆకేరువాగు వద్ద ట్రెన్చు కొట్టినట్లు తెలిపారు.అధికారులు సహకరించి కాంటాలు నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్ఐ పాషకు వినతిపత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి,గుర్రం మురళి,గోపాల్, సంజీవ, చింత కుంట్ల ఉప్పలమ్మతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మృతదేహన్ని సందర్శించిన వైఎస్ ఎంపిపి

*నెల్లికుదురు,నవంబర్ 20,ప్రభాతవార్త :*

మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెంది,మహాబాద్ మండలం రజాల్‌పేటలో విద్యుత్ విభాగంలో జెఎల్ఎంగా విధులు నిర్వహిస్తున్న దాసరి సాయిలు (45) అనారోగ్యంతో మృతి చెందిగా,మృతదేహన్ని స్థానిక యువజన నాయకులతో కలిసి వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్ సందర్శి ంచి,మృతదేహానికి పూల మాలలు వేసి ఘనని వాళ్ళర్పించారు.ఈ సందర్భంగా



మాట్లాడుతూ..ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకుంటుందని, కుటుంబ సభ్యుల అభ్యర్ధన మేరకు మృతుడు ప్రభుత్వ ఉద్యోగి ఐనందున ఇంటిలో ఒక్కరికి ఉద్యోగం కోసం తాము ఎమ్మెల్యే సహాకారంతో కృషి చేస్తామని,కుటుంబానికి తెరాస పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు బొల్లు లింగమూర్తి, మాజీ సర్పంచ్ మాదగాని సోమయ్య ,శ్రీను,సుధాకర్, రవి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షునిగా సిరికొండ కుమారస్వామి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు29 ప్రభాతవార్త :*

రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జనగామ జిల్లా కమిటీ నూతన అధ్యక్షులుగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి చెందిన సిరికొండ కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా మంగళవారం కుమారస్వామి మాట్లాడుతూ భాషాపండితుల అప్‌గ్రేడేషన్, బదిలీలు తొందరగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. భాషోపాధ్యాయల సమస్యల సాధనకై కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించి చక్రవర్తుల శ్రీనివాస్, బొల్లం కుమారస్వామి, మర్రిపల్లి రమేష్, జీవీవీ ప్రసాద్, సహకరించిన ప్రతీ ఒక్కరికి కుమారస్వామి కృతజ్ఞతలు తెలియచేశారు.

## భక్తి శ్రద్ధల నడుమ మహాపడిపూజ

*దంతాలపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త*

ఎంతో కఠినమైన నియమాలతో అయ్యప్పస్వామి మాల ధరించిన అయ్యప్ప భక్తులు 41 రోజులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సోమవారం సాయంత్రం నుండి మంగళవారం తెల్లవారు జామున వరకు మండల కేంద్రానికి చెందిన గురుస్వామి చీకటి మహేష్ నివాసంలో జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన పూజారి నంబూద్రి స్వాముల చేత మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో భజనలు చేసుకుంటూ అయ్యప్పను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు అనంతుల వెంకట స్వామి, యాకయ్య, రాంరెడ్డి, భూపతి కాశయ్య, నరేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## సిఐటియు మండల కన్వీనర్‌గా సైదులు

*నెల్లికుదురు,నవంబర్ 29,ప్రభాతవార్త*

సిఐటియు మండల కన్వీనర్‌గా మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన ఇసంపెల్లి సైదులును ఎంపిక చేసినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో సైదులు మాట్లాడుతూ.. ..కార్మీకవర్గాల హక్కుల సాధనకోసం నిత్యం జరిగే పోరాటంలో తనవంతు కృషిచేస్తామన్నారు.మండల కమిటీలో తనతోపాటు మొత్తం 14మందిని నియమించినట్లు తెలిపారు.మండల కమిటీ సభ్యులుగా కనకం వెంకన్న ,జక్కుల శ్రీనివాస్,ప్రసాద్,మద్ది కృష్ణ మూర్తి,సాయికుమార్, లక్పతి,దస్తగిరి, సమ్మయ్య,సరస్వతి,పద్మ, జ్యోతి,శ్రీనివాస్, హనుమంతు, యశోద,యాకయ్య,వెంకన్నలతోపాటు పలువురు ఉన్నట్లు తెలిపారు.



## టీఆర్ఎస్‌పార్టీలో భారీగా చేరికలు

*రఘునాథపల్లి, నవంబరు29 ప్రభాతవార్త :*

మండలంలోని నిడిగొండ గ్రామానికిచెందిన టీడీపీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు వారాల రమేష్ ఆధ్వర్యంలో



మండలకేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే రాజయ్య సమక్షంలో తెరాసలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్‌పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి దీక్ష దివస్‌రోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్, టీఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు నామాల బుచ్చయ్య, మడ్లపల్లి సునీత, టీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు తిప్పారపు మమత, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి తిప్పారపు రమ్య, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి తాటికొండ వెంకటేశ్‌యాదవ్, నాయకులు బిర్రు మధు, జేరిపోతుల మహేందర్, ఆరూరి శ్రీనివాస్, దురగొల్ల యాదగిరి, మాదారం సర్పంచ్ గుడి రాంరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును నమోదు చేసుకోవాలి

*జఫర్‌గడ్, నవంబరు29 ప్రభాతవార్త :*



18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటుహక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ స్వప్న అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వరనయంలో ఓటునమోదు కార్యక్రమం ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి జఫర్‌గడ్ ఎమ్మార్వో స్వప్న విద్యార్థులకు ప్రజా స్వామ్యంలో ఓటు యొక్క విలువల గురించి తెలియచేస్తూ 18సంవత్సరాలు దాటిన విద్యార్థులందరు కూడా ఓటు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకాంత్, జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ డాక్టర్ జానీనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేషనల్ కబడ్డీ శిక్షణకు నెక్కొండ మండల వాసి

*నెక్కొండ, నవంబర్ 29, ప్రభాతవార్త*

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేతాజీ సుభాష్ నేషనల్ ఇన్సిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్‌లో ఆరు వారాల కబడ్డీ శిక్షణ కొరకు ఎంపికయ్యారు. పేద కుటుంబంలో పుట్టి ఆటలు అంటే ఎంతో మక్కువతో నమ్ముకున్న కబడ్డీ క్రీడను విడువక తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ రిఫరీగా ఎంపిక కావడం జరిగింది.ఈ ఎంపిక పట్ల తన తల్లిదండ్రులు రెడ్లవాడ గ్రామం పెద్దలు ఎంతగానో సంతోషించుట జరిగింది.

# ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 29 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం అందిస్తున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, 24వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు యడ్ల విజయ్ అన్నారు. మంగళవారంపట్టణంలోని సీతారామనగర్‌లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాల బాలికలకు ప్రధానోపాధ్యాయురాలుసుహాసినితో కలిసి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం మెను ప్రకారం మంచి పౌష్టికాహారం కూడిన ఆహారం అందించడం జరుగుతుందన్నారు. నాణ్యమైన భోజనం అందించడమే కాకుండా అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మన ఊరు- మన బడి పథకంలో భాగంగా స్థానిక పాఠశాలలకు లక్షల రూపాయల నిధులు మంజూరు జరిగిందన్నారు. ప్రతి పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే కృషి ఘననీయమైందని తెలిపారు. అదేవిధంగా



విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని నిరంతర కృషి, నిరీక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో కష్టపడి చదివినట్లయితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, రాణి, వెంకటరమణ, ఏఎంసి చైర్మన్ జక్కుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్-3 పంట కాలువలలో ఆస్పత్రుల వ్యర్థాలు గాయాలపాలవుతున్న ప్రజలు

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 29 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో డంపింగ్ యార్డు ఉన్నప్పటికీ మున్సిపాల్టీ సిబ్బంది ప్రతినిత్యం చెత్త సేకరిస్తున్నప్పటికీ పట్టణ నడిబొడ్డు నుండి ప్రవహిస్తున్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని ఆర్-3 కాలువలో ఆస్పత్రులలోని వ్యర్థాలను, వివిధ చిరు వ్యాపారస్థులు వ్యర్థాలను పడవేస్తుండటంతో రైతులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక పలు ఆస్పత్రులలో ఉపయోగించిన సిరంజీలు, సెలైన్ బాటిల్స్, చికిత్సల కోసం ఉపయోగించిన కాటన్ క్లాత్‌లను తీసుకు వచ్చి పంట కాలువలో వ్యర్థాలు వేస్తుండటంతో కాలువల్లో నీరు ప్రవహిస్తూ ఈ వ్యర్థాలు పంట పొలాలకు చేరుతున్నాయి. దీనివలన రైతులు, కూలీలు నాట్లు వేసేందుకు, ఇతర వ్యవసాయ పనుల కోసం పొలాల్లో దిగిన సమయంలో గాయాలపాలవుతున్నారు. ఆస్పత్రి యాజమాన్యం వ్యర్థాలను జనావాసాలకు



దూరంగా తీసుకెళ్లి వాటిని కాల్చివేయాలి. కానీ ఈ నిబంధనను స్థానిక ఆస్పత్రి వర్గాలు పాటించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఆస్పత్రి వర్గాలే కాకుండా స్థానిక చిరు వ్యాపారులు మురిగిపోయిన కూరగాయలు, వ్యర్థాలు పంట పొలాల్లో వేస్తుండటం వలన సాగు నీటి కాలువలు కూడా అస్థవ్యస్థంగా తయారై మురికి కాలువలా కనపడుతుంది. సాగు నీరు కూడా కలుషితమవుతుంది. అధికారులు గమనించి పంట కాలువలలో వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# శ్రీచెన్నకేశవ ఆలయమునకు రూ.2 లక్షల 50వేలు విరాళం

*మేళ్ళచెరువు నవంబర్ 29 ప్రభాతవార్త*

మండలంలోని కందిబండ గ్రామంలో శ్రీచెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణ పనులకు స్థానిక భక్తులు బూదాటి వెంకటరెడ్డి నర్సమ్మ దంపతులు రూ.2 లక్షల 50 వేలు విరాళమును నిర్మాణ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, నిర్మాణ కమిటి సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. కోర్టుకు సిబ్బందిని కేటాయిస్తూ జీవో జారీ హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 29 ప్రభాతవార్తహుజూర్‌నగర్‌కు ఇటీవల మంజూరు కాబడిన అదనపు జిల్లా న్యాయస్థానానికి 30 మంది సిబ్బందిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జీవో.నెంబర్ 180 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు బార్ అసోసియేషన్‌అధ్యక్షులు సాముల రామిరెడ్డి, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావులు మంగళవారం తెలిపారు. నూతన కోర్టు మంజూరు కాబడిన



తర్వాత నూతన కోర్టుకు సిబ్బందిని కేటాయించవలసిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి హై కోర్టు నుండి ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం స్పందించి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు వారు తెలిపారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*కోదాడ రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త*

తెలంగాణ రైస్ మిల్లర్లు ఇతర రాష్ట్రాల్లో విక్రయించిన బియ్యానికి రెండు శాతం విధిస్తున్న సెంట్రల్ సేల్స్ ట్యాక్స్‌ను సీఎం కెసిఆర్ రద్దు చేయడంపై మంగళవారం కోదాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నీలా సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు వెంపటి మధుసూదన్‌రావు, పట్టణ అధ్యక్షుడు కాశినేటి జయప్రకాష్ పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా నలుగుతున్న ఈ సమస్యను స్పందించి వెంటను



పరిష్కరించినందుకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పశ్య నవీన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కేస వెంకటేశ్వర్లు, చల్లా అమరేందర్, గంట సత్యనారాయణ, ఒరుగంటి వెంకటబ్రహ్మం, తెల్లాకుల వెంకటేశ్వర్లు, కొత్త నాగేశ్వరరావు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీల ఏర్పాటు

*కోదాడ రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త*

వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో స్థానిక రంగన్న గుడిలో, చిలుకూరు అభయాంజనేయస్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం మంగళవారం సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సిమెంట్ బెంచీలను ఐపిసి పబ్బా గీత ఆర్‌సి చల్లా విజయశేఖర్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు చల్లా లక్ష్మీనర్సయ్య, కార్యదర్శి ఇమ్మడి సతీష్‌బాబు, వెంపటి ప్రసాద్, గుడుగుంట్ల రంగయ్య, ఒరుగంటి రమాదేవి, కొండూరు మాధవి, యాదా రాణి, బండారు శ్రీనివాసరావు, ఆధారపు మధు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఆలయాల అర్చకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి అథ్లెట్స్ పోటీలకు గ్రీన్ వుడ్ పాఠశాలకు విద్యార్థి ఎంపిక

*హుజూర్‌నగర్ నవంబర్ 29 ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లా పరిధిలో ఈనెల 27న జరిగిన అండర్ 10 జిల్లా స్థాయి అథ్లెట్స్ పోటీలలో స్థానిక గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన వల్లపుదాసు సాయి సంతోష్ 300 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, 100 మీటర్ల పరుగు పందెం విభాగాలలో ప్రథమస్థానం సాధించి 4, 5, 6 తారీఖుల్లో హైద్రాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ తుమ్మ సరిత మరెడ్డి అథ్లెట్స్ పోటీలలో ప్రతిభ కనబరిచిన సాయి సంతోష్‌ను అభినందించి మెమోంటో అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలు ఆడటం ద్వారా శారీరక, మానసిక సంతోషాన్ని పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎ.వి.కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనర్ బాలికను వేధించిన వ్యక్తికి రిమాండ్

*తిరుమలగిరి సాగర్, నవంబరు 29, ప్రభాతవార్త:*




మైనర్ బాలికను గత రెండు సంవత్సరాలుగా అదే గ్రామానికి చెందిన వ్యక్తి లైంగికపరంగా వేధిస్తున్నాడనే మనస్థాపంతో అ బాలిక ఈ నెల 24న అత్మహత్య చేసుకోవడంతో నింధితుడిని మంగళవారం పోలీసులు రిమాండ్‌కు పంపారు. తిరుమలగిరి సాగర్ మండలం సుంకిశాలతండాకు చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన రమావత్ జయరాం గత రెండు సంవత్సరాలుగా వేధిస్తుండడంతో అ బాలిక మనస్థాపం చెంది ఈ నెల 24న అత్మహత్య చేసుకుంది. నింధితుడిని మంగళవారం డొక్కలబావితండా వద్ద పోలీసులు పట్టుకొని నిడమనూరు కోర్టుకు రిమాండ్‌కు పంపారు. కార్యక్రమంలో పోలీసులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఓటమి గెలుపుకు నాంది కావాలి

*కోదాడ రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త*

ఓటమి గెలుపుకు నాంది కావాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కట్టకొమ్ముగూడెం రోడ్డులో కెసిఆర్ ఆధ్వర్యంలో 2020 క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్స వ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. క్రీడా స్ఫూర్తిని పెంచుకుని క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో రాణింపుతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందవచ్చన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. క్రీడల్లో రాణిస్తూ భవిష్యత్‌తరం క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఇటువంటి టోర్నమెంట్లు క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడానికి దోహదపడతాయన్నారు. ప్రతిభ గల క్రీడాకారులకు తన



వంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, అంజన్‌గౌడ్, రహీం, గంధం పాండు, కందుల మధు, బత్తుల ఉపేందర్, పిట్టల భాగ్యమ్మ, వంశీ నాని, నిర్వాహకులు లాజర్, భరత్, స్టాలిన్, రాజసు, ఉపేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ

*మునగాల, నవంబర్ 29 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి చోరీ చేసిన సంఘటనా స్థలాన్ని కోదాడ డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి కెమెరాల పుటేజి ఆధారంగా దొంగలను గుర్తించనున్నట్లు తెలిపారు. ఏ ఒక్క ఆధారం ఉన్నా క్షుణ్ణంగా పరిశీలించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తూ త్వరలోనే నిందితులను గుర్తించి పట్టుకోనున్నట్లు తెలిపారు. విలువైన వస్తువులు ఇంట్లో ఉన్న వారు బయటకు వెళ్లేటప్పుడు పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. గ్రామంలో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు



సమాచారం అందించాలన్నారు. భారీ స్థాయిలో దొంగతనానికి పాల్పడి ఆధారాలు లభించకుండా ప్రయత్నించిన దొంగలను మరో సిసి కెమెరాల ఆధారంగా పట్టుకోవడంతో పాటు సంఘటనా స్థలం వద్ద లభించిన వేలిముద్రల ఆధారంగా భాదితుల ఫిర్యాధు మేరకు దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట సిసిఎస్ సిఐ గౌరీనాయుడు, ఎస్ఐ మహేందర్, మునగాల ఎస్ఐ లోకేష్, సిబ్బంది ఉన్నారు.

## భారీ దొంగతనంతో జంకుతున్న జనం

*మునగాల, నవంబర్ 29 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన భారీ దొంగతనం కారణంగా గ్రామ ప్రజలు జంకుతున్నారు. మండల కేంద్రానికి చెందిన ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగిన విషయం తెలిసిందే. 65వ నెంబర్ జాతీయ రహదారి పక్కనే పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో భారీ స్థాయిలో దొంగతనానికి పాల్పడడంతో పాటు ఆధారాలు లభించకుండా దొంగలు చాకచక్యంగా దొంగతనానికి పాల్పడడం పట్ల నివ్వెరపోతున్నారు. దీంతో పోలీస్ స్టేషన్‌కు సమీపంలో దొంగతనాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత పోలీస్ శాఖ చర్యలు తీసుకోకపోవడంతో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్‌కు, సర్కిల్ కార్యాలయానికి మధ్యలో ఉన్నటువంటి ప్రాంతంలోని ఇళ్లలో ఇప్పటి వరకు ఆరు దొంగతనాలు జరగడం తెలిసిందే. ఇదిలా ఉంటే ఆలయాల్లో చోరీలు జరగడం పట్ల ప్రజానీకం విస్మయాన్ని వ్యక్తం చేసు_న్నారు. ఇప్పటికైనా రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*భువనగిరి టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో రైస్ మిల్లర్లు చెల్లించాల్సి న బకాయిలను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయాన్ని హర్షి స్తూ యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పసుపునూరి నాగభూషణం, ట్రెజరర్ మార్త వెంకటేశం, జిల్లా వెంకట్ రమణ, దయాకర్, మహేష్, కిరణ్, వెంకటేశ్వర్లు, పెద్దయ్య, సుదర్శన్, నర్స య్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడోత్సవాల్లో పథకాలు సాధించిన విద్యార్థులు

*భువనగిరి టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ జిల్లా సెలక్షన్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడోత్స వాల్లో సెయింట్ ఎలిజబెత్ హైస్కూల్ విద్యార్థులు వివిధ రంగాల్లో పథకాలు సాధించారు. విద్యార్థులు షాట్‌పుట్ 300 మీటర్ల పరుగు పందెం, 100 మీటర్ల నుండి 80 మీటర్ల దూరంలో పాల్గొని పథకాలు సాధించారు. ఈ



సందర్భంగా ప్రధానోపాద్యాయులు సిస్టర్ పవిత్ర వారిని అభినందించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో మెరుగ్గా రాణించాలని సూచించారు. అలాగే క్రీడలు, మానసిక దృడత్వానికి ఎంతో తోడ్పడతాయన్నారు. పిఈటి ఎర్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## బాలల సంరక్షణ కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూడండి

*భువనగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త :*



బాలల సంరక్షణ కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించబడుతున్న బాలల సంక్షేమ సమితి సభ్యులు బాలల సంరక్షణ కేంద్రాల నిర్వహకులు డిసిపియు శిశు గృహ సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాలల సంరక్షణ కేంద్రాల పనితీరు సమీక్షించారు. ఈ సమావేశంలో దీపక్‌తివారి మాట్లాడుతూ జోనల్ జస్టీస్ బాలల న్యాయ చట్టం యాక్ట్ ప్రకారం కేంద్రాల్లో తీసుకోవాల్సి న చర్యలు, పాటించాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు. కేంద్రాల్లో రక్షణ, సంరక్షణ పొందుతున్న బాల, బాలికలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి కెవి కృష్ణవేణి, జయశ్రీ, కొనగల్ల మల్లేశ్, రుద్రమాదేవి, ఇస్తారి, శివరాజ్, చందనేశ్వరి, పులిగుజ్జుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 3న దివ్యాంగుల దినోత్సవం

*భువనగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త :*

డిసెంబర్ 3వ తేదిన ప్రపంచ దివ్యాంగుల దినోత్స వం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త*



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకు పూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిరా ్వహకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాత ఇరుగు భిక్షం, కిరణ్‌కుమార్, సింధు, శ్రీకాంత్, చందన, స్ఫూర్తి, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, అప్పారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ చేసినందుకు ఇద్దరికి జైలు శిక్ష

*కోదాడ రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త*

ఈ నెల 27న మండల పరిధిలోని రామాపురం క్రాస్‌రోడ్డులో కోదాడ రూరల్ ఎస్ఐ తన సిబ్బందితో డ్రంక్ అ ండ్ డ్రైవ్ చేయు వారిని తనిఖీ చేస్తుండగా జగ్గయ్యపేటకు చెందిన భీమాప్రసాద్, చందర్లపాడు మండలం ముప్పాల గ్రామానికి చెందిన కొండ్రు నాగేశ్వరరావులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకుని మంగళవారం కోదాడ రెండవ తరగతి న్యాయస్థానం నందు హాజరుపర్చగా జడ్జి సిహెచ్. సత్యనారాయణ ఒక్కొక్కరికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ. 2 వేల జరిమానా విధించినట్లు రూరల్ ఎస్ఐ సాయిప్రశాంత్ తెలిపారు.

## మెడికల్ సీటు సాధించిన విద్యార్థినికి ఆర్థిక సహాయం

*కోదాడ టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన బచ్చలకూరి గురవయ్య సులోచనల కుమార్తె తేజశ్రీ నీట్ పరీక్ష ద్వారా వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించడం తల్లిదండ్రులకు, కోదాడ ప్రాంత విద్యార్థి లోకానికి గొప్ప గర్వకారణమని పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి అన్నారు. మంగళవారం ఎంఎస్ కళాశాలలో తేజశ్రీని శాలువాతో సన్మానించి మెమొంటో అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పందిరి ఫౌండేషన్ సభ్యులు నకిరికంటి సత్యకిరణ్, అర్చన, ప్రభుత్వ ఉపాధ్యాయుడు అచ్యుత్ నాగలక్ష్మి దంపతులు, పందిరి ఫౌండేషన్ చైర్మన్ నాగిరెడ్డి, ఫౌండేషన్ గౌరవ సలహాదారుడు ఎస్ఎస్‌రావుల సహకారంతో తేజశ్రీకి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తోట రంగారావు, బారి వెంకన్న, బాబునాయక్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత గొర్రెలు పంపిణీ చేయాలి

*నడిగూడెం, నవంబర్ 29 ప్రభాతవార్త*

ప్రభుత్వం రెండవ విడత గొర్రెలను గొల్ల కురుమలు, యాదవులకు పంపిణీ చేయాలని మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ కోరారు. కొంత కాలంగా గొల్ల కురుమలు, యాదవులు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వం మొదటి విడతగా గొర్రెలను పంపిణీ చేసి మూడు సంవత్స రాలు గడిచినప్పటికీ నేటికీ రెండవ విడతలో గొర్రెలను పంపిణీ చేయకపోవడం సరైంది కాదన్నారు. అర్హులైన వారు ఎదరుచూస్తున్నారన్నారు. ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినప్పటికీ స్పందన కొరవడిందన్నారు. ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా పథకాన్ని ప్రవేశపెట్టిందే తప్ప పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే రెండవ విడత గొర్రెల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు.

## సాయికృప కళాశాలలో జాబ్‌మేళ

*భువనగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త :*

ఉమ్మడి నల్లగొండ జిల్లా విద్యార్థులకు ఉపాధి కల్పించడం కోసం హెల్ప్‌ది నీడి పీపుల్ అనే స్వచ్ఛంద సంస్థ భువనగిరిలోని విజేత వారి సాయికృప డిగ్రీ, పీజీ కాళేజిలో ఈ నెల 30న బుధవారం జాబ్ నిర్వహించబడుతుందని కాలేజి కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. జాబ్ మేళలో ఐసిఐసిఐ బ్యాంక్, కొటక్ బ్యాంక్, టాటా ఏఐఏ, సెక్యూరిటీ ఇంఫార్మ, మెడ్‌ప్లెస్, ప్రీమియర్ హెల్త్‌కేర్, జి4ఎస్ మొదలగు కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని 500 ఉద్యోగాలు ఉన్నాయని ఇంటర్, ఏదైనా డిగ్రీ పూర్తిచేసి 28 సంవత్సరాలలోపు వారు అర్హులని తెలిపారు. వివరాలకు 9701011801 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యునిగా శ్రీనివాసరావు

*అడ్డగూడూర్, నవంబర్ 29 ప్రభాతవార్త :*



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ద్వితీయ మహాసభ మోత్కూర్ సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, మాజి ఎమ్మెల్సీ చెరుపల్లి సీతా రాములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారి సమక్షంలో జిల్లా కమిటి సభ్యులును ఎన్నుకున్నారు. అడ్డగూడూర్ మండలం, గట్టు సింగారం గ్రామానికి చెందిన వల్లంబట్ల శ్రీనివాసరావును జిల్లా కమిటి సభ్యునిగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు బొంగు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా, రాష్ట్ర కమిటి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

*బీబీనగర్, నవంబర్ 29 ప్రభాతవార్త :*



వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి సూచించారు. మండలంలోని గూడూరు ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్‌ఎల్‌ఎన్ భోధన, పూర్తిస్థాయిలో సమీక్షించారు. విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితంపై అనేక ప్రశ్నలు వేసి వారి నుండి సమాదానాలు రాబట్టి విద్యార్థుల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ఉపాద్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు. మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో జరిగిన పనులను పరిశీలించి అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఉపాద్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గడ్డం బాల్‌రెడ్డి, ఉపాద్యాయులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థిని చదువుకు చేయుతనిచ్చిన పైళ్ళ

*వలిగొండ, నవంబర్ 29 ప్రభాతవార్త :*

మండలంలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి పై చదువులు చదువుకునే ఆర్దిక స్థోమత లేకపోవడంతో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి కాలేజి ఫీజు నిమిత్తం రూ.60 వేల చెక్కును విద్యార్థినీకి మంగళవారం క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడిసె రాజేశ్వరి నర్సింహ, ఎంపిటిసి నోముల మల్లేశ్ యాదవ్, గుర్రం లక్ష్మారెడ్డి, పీసరి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

*బీబీనగర్, నవంబర్ 29 ప్రభాతవార్త :*



మండలంలోని కొండమడుగు ప్రాంతంలోని రాసాయన పరిశ్రమలను శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేస్తూ 26 రోజులుగా గ్రామ కాలుష్య నిర్మూలన సమితి ఆద్వర్యంలో చేపడుతున్న నిరాహార దీక్షలు మంగళవారం సైతం కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిధిలోని చందన్ ల్యాబరేటరీ హాస్టల్ ఇండస్ట్రీస్, అజంతా కెమికల్స్ పరిశ్రమలను శాశ్వతంగా తొలగించే వరకు దీక్షలు ఆపేదిలేదన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమలను శాశ్వతంగా మూసివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగ భూపాల్‌గౌడ్, కడెం సాయిలు, దొడ్డి జంగయ్య, రాజు, చంద్రగాని బాలకృష్ణ గౌడ్, చెరుకు బాస్కర్ గౌడ్, గాండ్ల రవి, శ్రీనివాస్‌రావు, దండెం ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మనోజ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

*మోటకొండూర్, నవంబర్ 29 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని చందెపల్లి గ్రామానికి చెందిన సుదగాని నవీన్‌కుమార్ కుమారుడు మనోజ్ పుట్టినరోజు వేడుకలు భువనగిరి ఎల్లమ్మ గుడి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, పిసిసి కార్యవర్గ సభ్యులు, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి, కుటుంబ సభ్యులు, బందుమిత్రులు పాల్గొని ఆశీర్వదించారు. జర్నలిస్టు సోదరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిసిపి

*బొమ్మలరామారం, నవంబర్ 29 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను డిపిసి నారాయణరెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్సై వెంకన్న ఆద్వర్యంలో గౌరవ వందన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఏసిపి వెంకట్‌రెడ్డి, భువనగిరి సిఐ వెంకటయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ప్రాహరిగోడ నిర్మాణం

*వలిగొండ, నవంబర్ 29 ప్రభాతవార్త :*

వలిగొండ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో పట్టణంలోని ప్రాథమిక పాఠశాలకు గేటు, ప్రాహరిగోడను నిర్మించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిపాముల రవీంద్ర, పడమటి మురళిధర్‌రెడ్డి, కెసరి దేవయ్య, రాపోలు శ్రీను, కన్నెకంటి శ్రీనివాసచారి, కీర్తి రమేష్, రచ్చ శ్రీనివాస్, చికటిమల్ల హరిబాబు, దాసోజు వెంకటాచిరి, గొలుసుల నర్సింహ, రేగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రమణ్యస్వామి షష్టి

*భువనగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త :*



హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం శబరి నగర్‌లో మండలకాలం పూజలో భాగంగా మంగళవారం సుబ్రమణ్య షష్టి అంగరంగవైభవంగా నిర్వహించారు. గణపతి హోమం, అయ్యప్పస్వామికి నవాభిషేకాలు, సుబ్రమణ్యస్వామికి 108 కళశాలతో పాలాభిషేకం, పుష్పాభిషేకం, కళ్యాణం ఆలయ నిత్య అర్చకులు నరేందర్ శర్మ ఆద్వర్యంలో అత్యంత వైభవతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ బెలిదె వెంకటేశ్, అధ్యక్షులు నూనె వెంకటేశ్, కోశాధికారి దిడ్డి సత్యం, మాజి చైర్మన్ మంచాల ప్రభాకర్, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, ఇరుకుల రామకృష్ణ, చామ రవీందర్ గుప్త, చింత రవి, చీకటిమల్ల రాములు, ఉపేష్ చారి, ఎంకోజి, సుధాకర్‌గౌడ్, అల్లె నరేష్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత స్థలాలు ఉన్న వారికి చేయుతనివ్వండి

*భువనగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త :*




స్వంత స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తానన్న రూ.3 లక్షలు వెంటనే ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో మంగళవారం భువనగిరి మండల సిపిఎం కార్యదర్శివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా మండలంలో ఏ ఒక్కరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి డబ్బులు ఇవ్వకపోవడంతో ఇల్లులేని పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రెక్కాడితే డొక్కాడని పేదలు స్వంత స్థలాలు ఉన్నా నిర్మాణానికి డబ్బులులేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం 57 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి పెన్షన్ ఇస్తానని చెప్పి కొందరికి ఇచ్చి వివిద కారాణాల పేరుతో కొందరికి పెన్షన్లు ఆపినారని వెంటనే అందరికీ మంజూరు చేయాలన్నారు. మార్కెట్ కేంద్రాల్లో, ఐకెపి సెంటర్లలో వడ్లు అమ్మిన రైతాంగానికి వెంటనే డబ్బులు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశ్ అద్యక్షతన మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, కార్యదర్శివర్గసభ్యులు పల్లెర్ల అంజయ్య, కొండమడుగు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## తడి, పోడి చెత్తపై అవగాహన

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త :*

స్వచ్ఛ సర్వేక్షన్ 2022-23లో బాగంగా మంగళవారం పురపాలక కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఐటిసి సంస్థ ఎంఏఆర్ బృందం ఆద్వర్యంలో తడి, పొడి చెత్త వేరు చేయడం వాటి ప్రదాన్యతపై మున్సిపల్ సిబ్బంది అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా



మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేయడం వల్ల తడి చెత్తను ఎరువుగా, పొడి చెత్తను రిసైక్లింగ్ చేయవచ్చన్నారు. హానికరమైన చెత్తతో కరెంటు ఉత్పత్తి అవుతుందని, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. కాళేజి విద్యార్థులచే తడి, పొడి చెత్త వేరు చేయడం వల్ల కలిగే లాబాలు వివారించారు. పారిశుద్యానికి పాటుపడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం సిబ్బందికి జూట్ బ్యాగులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, ఇందిరా, నరేష్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసస్వామి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయండి:

### జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్

పెద్దఅడిశర్లపల్లి,నవంబర్29,ప్రభాతవార్త: ఈ నెల 13వ తేది నుండి 16వ తేది వరకు హైద్రాబాద్‌లో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ అన్నారు,మంగళవారం నాడు పిఏపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ ఆశ్రమా పాఠశాల విద్యార్థులతో కలిసి మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విదానాలను తిప్పి కొట్టడం కోసం 29 రాష్ట్రలోని విద్యార్థులతో జాతీయ మహాసభలను




నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అద్యక్షులు రమావత్ లక్ష్మణ్,మండల అ ధ్యక్ష,కా ర్యదర్శులు దున్న రవి,భూషరాజు రా ము, రా హు ల్, ప్రమో ద్,నవీ న్,శే ్వతా,రేణుక,మంజుల,హేమ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు రుణసదుపాయం

### జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బు

నల్లగొండ కలెక్టరేట్, నవంబర్ 29 ప్రభాతవార్త ప్రధానమంత్రి ఉపాధికల్పన కార్యక్రమం,ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్దీకరణ పథకాలపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా జిల్లా స్థాయి అవగాహన సమావేశం మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్ లో నిర్వహించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం,ప్రధాన మంత్రి సూక్ష్మఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్దీకరణ పథకం ద్వారా స్వయం ఉపాధికి యూనిట్‌లు స్థాపనకు బ్యాంక్‌ల ద్వారా రుణసదుపాయం,సబ్సిడీ కల్పిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ డిమాండ్ కనుగుణంగా యూనిట్‌లు నెలకొల్పి ఆర్థికంగా ఎదగాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆమె సూచించారు.ఈఅవగాహన కార్యక్రమం ద్వారా దరఖాస్తు చేయడం,బ్యాంక్




రుణం ఎలా పొందాలి,మార్కెటింగ్ చేయడం తదితర విషయాలపై వివరించారు. ఈసందర్భంగా పి.యం.ఈ.జి.పి కింద నలుగురు లబ్దిదారులకు రూ.30 లక్షల రుణ సదుపాయ చెక్కులు అందజేశారు. ఈకార్యక్రమంలో పరిశ్రమల కేంద్రం జి.యం.కోటేశ్వరరావు, నాబార్డ్ డి.డి.యం వినయ్ కుమార్,ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ఏ.డి.ప్రసాద్‌శర్మ,ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ మంగ్తా నాయక్, ఎల్.డి.యం. శ్రామిక్,పరిశ్రమల శాఖ ఏ.డి.గణేష్,బ్యాంక్ కో ఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ప్రయాణం ఎంతో క్షేమకరం

కొండమల్లేపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తాము అనుకున్న గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవాలని దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జంబం శ్రీనివాస్‌గౌడ్‌లు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో దేవరకొండ ఆర్టీసీ డిపో అధ్వర్యంలో ప్రజల వద్ద ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ ఆర్టీసీ డిపో అధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతున్నామన్నారు. విద్యార్థులకు, దివ్యాంగులకు బస్సు ఉచితంగా బస్సు పాసుల ద్వారా ఎన్నో మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. ఆర్టీసీ బస్సులు శుభకార్యాలకు తక్కువ ధరలకు సేవలు అందిస్తున్నామన్నారు. స్థానిక సర్పంచి మిర్యాలగూడ నుండి శ్రీశైలంకు బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ దృష్టి తీసుకుపోగా




ఆయన వెంటనే స్పందించి త్వరలో మిర్యాలగూడ నుండి శ్రీశైలంకు బస్సును ప్రారంభిస్తామన్నారు. దేవరకొండ డిపో నుండి పుణ్యక్షేత్రాలకు బస్సులు నడుపుతున్నామని ప్రజలు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో చారి, రాజేందర్, డిఎన్ రెడ్డి, జబ్బు వెంకటయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జరిగే రైతు ధర్నాను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ నేత ద్యైద స్వప్నరవీందర్

నకిరేకల్, నవంబర్ 29 ప్రభాతవార్త నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవతం చేయాలని 18 వవార్డు కౌన్సిలర్ ద్యైద స్వప్న రవీందర్ విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆమె నకిరేకల్‌లో విలేకరులతో మా ట్లాడుతూ రైతు సమస్యలపై నకిరేకల్ తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు తేదీ 30న నిర్వహించ తలపెట్టిన కార్యక్రమానికి స్థానికంగా ఉండే కొంతమంది కాంగ్రెస్ నాయకులు, డిసిసి అధ్యక్షుడు నాన్ లోకల్ నాయకులతో కుమ్మకై సన్నాహక సమావేశం నిర్వహిచి నకిరేకల్ మునిసిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి 18 వ వార్డు నుండి పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలిచిన దళిత మహిళనైన తనకు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాన్ని నిర్వహిం చడం ఎంతో దారుణమన్నారు. ఒక దళి త మహిళా ప్రజాప్రతినిధి కి జరిగిన అవమానంగా భావించి మరియు నేను గెలిచిన నాటినుంచి కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో నిర్వహించిన ఏ కార్యక్రమా నికి పిలువకుండా అవ మానించారని దీనికి నిరసనగా స్వయంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఎంపి కోమ టిరెడ్డి వెంకట్‌రెడ్డిల నాయకత్వంలో భూ సమస్యలపై , ధరణి పోర్టల్ రద్దు,లక్ష రూపాయల రుణమాఫీ, రైతు సమస్యలపై నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్ర మాన్ని ఈకార్యక్రమానికి పెద్దఎత్తున కాంగ్రెస్‌పారీ ,నా యకు లు హాజరుకావాల్సిందిగా ద్యైద స్వప్న రవీందర్ విజ్ఞపి చేశారు.

## విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం కారణంగా పూరి గుడిసె దగ్ధం

కట్టంగూర్, నవంబర్ 29 ప్రభాతవార్త మండలంలోని అయిటిపాముల గ్రామం మార్తవారిగూడెంనకు చెందిన ఊటుకూరి నర్సింహ పూరి గుడిసె విద్యుత్ అధికారులవల్ల విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇల్లు పూర్తిగా కాలిపోయినట్లు బిఎస్పీ జిల్లా కోశాధికారి కొవ్వూరి రంజీత్ అన్నారు. ఈసందర్భంగా రంజిత్ మాట్లాడుతూ బాధితుడు ఊటుకూరి నర్సింహ విద్యుత్ అధికారులకు ఇంటి మీది నుంచి విద్యుత్‌సర్వీస్ వైర్లు వెళ్లడంతోఎంత చెప్పినా పట్టించుకోలేదన్నారు. వి ద్యుత శాఖ అధి కారులు పట్టించుకుంటే ఈ ప్రమాదం జరగబోయేది కాదన్నారు. ఇప్ప టకైనా అధికారులు స్పందించి



కొత్త స్తంభాలు వేసి వైర్లు గుంజా లన్నారు.బాధితులు మాట్లాడుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఇంట్లోని కొన్ని వస్తువులు పూర్తిగా కాలిపోయిందని బాధితులు వాపోయారు.

## సరస్వతీ విగ్రహం ఆవిష్కరణ

వలిగొండ, నవంబర్ 29 ప్రభాతవార్త :



మండలంలోని చిత్తాపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో వాసవిక్లబ్ ఆద్వర్యంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గుడిపాటి రమాదవేవి వెంకటేశ్వర్లు సౌజన్యంతో నిర్మించిన చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహా ఆవిష్కరణ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, ఎంపిటిసి నీలం పద్మ బాబురావు, ఉపసర్పంచ్ పీసరి వెంకట్‌రెడ్డి, ప్రధానోపాద్యాయులు పసల విజయానంద్, సుదర్శన్, చంద్రమౌళి గుప్త, పందిరి శ్రవన్, కొండల్, ఏనుగు మల్లారెడ్డి, పారిజాత, గుంటోజు మంజూల తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ ల్యాబరేటరీస్ సేవలు అభినందనీయం

వలిగొండ, నవంబర్ 29 ప్రభాతవార్త :




దివీస్ ల్యాబరేటరీస్ చేస్తున్న సేవలు అభినందనీయం అని గోకారం సర్పంచ్ తుర్కపల్లి మాధవి సురేందర్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండల పరిధిలోని దివీస్ ల్యాబరేటరీస్ సౌజన్యంతో ధర్మారెడ్డిపల్లి కాల్వ నుండి గోకారం గ్రామ పరిధిలోని గ్రామ సముద్రం చెరువు కాల్వలో గుర్రపు డెక్కలు పేరుకుపోయి నీరు ప్రవహించకపోవడంతో ఇటాచి సహాయంతో గుర్రపు డెక్క ఆకును తొలగింపు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల గ్రామ అభివృద్ధికి అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దివీస్ అధికారులు వల్లూరి వెంకట్‌రాజు, వెంకటేశ్వర్లు, వంశికృష్ణ, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దుప్పల్లిలో చేప పిల్లల పంపిణి

వలిగొండ, నవంబర్ 29 ప్రభాతవార్త :



మండలంలోని దుప్పల్లి గ్రామంలో 2 లక్షల 32 వేల చేప పిల్లల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఉచిత చేప పిల్లల కార్యక్రమం చాలా గొప్ప కార్యక్రమం అని దీని వల్ల రా ష్ట్రంలోని మత్స్యకారులు బాగుపడాలని చేపట్టిన కార్యక్రమం విజయవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్‌మెన్ రవినాయక్, ఫిషరిమెన్ నరేష్, వీరస్వామి, ముత్తయ్య, రవీందర్, చంద్రయ్య, గణేష్, పుల్లయ్య, శ్రీనివాస్, మల్లేశ్, వెంకటేశ్, వెంకన్న, గోరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకుణ్ని పరామర్శించిన వేముల వీరేశం

నార్కట్‌పల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్యమకారుడు నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన అహ్మద్ పటేల్ అనారోగ్యంతో బాధపడుతూ నల్లగొండలోని గొల్లగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం మంగళవారం పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు బింగి మహేశ్, జక్క మురళి, జెనిగె శివ, ముక్కిరి మమేశ్,సిసింద్రి పాల్గొన్నారు.

# తంగడపల్లి రోడ్డులో పెట్టిన బారీకేడ్లను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి

*చౌటుప్పల్, నవంబర్ 29 ప్రభాతవార్త*

విజయవాడ-హైద్రాబాద్ జాతీయ రహదారిపై చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని తంగడపల్లి క్రాస్ రోడ్డులో ట్రాఫిక్ పోలీసులు పెట్టిన బారికేడ్లను తొలగించాలని కోరుతూ వర్తక సంఘం, కిరాణా అసోసియేషన్, మెడికల్ అసోసియేషన్, క్లాత్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ఆయన నివాసంలెఒ కలిసి విన్నవించారు. రోడ్డుపై యూ టర్న్ చేసే స్థలంలో బారికేడ్లు ఏర్పాటు చేయడంతో పట్టణంలోని ప్రజలు రహదారికి అటు, ఇటు వెళ్లే అవకాశం లేకుండా పోయిందన్నారు. రోడ్డు దాటాలంటే రెండు కిలో మీటర్ల వరకు వెళ్లి రావాల్సి వస్తుందని, దీంతో పట్టంలో పూర్తిగా వ్యాపారాలు పడిపోయాయన్నారు. వెంటనే తంగడపల్లి రోడ్డులో పెట్టిన బారీకేడ్లను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వీసం చంద్రారెడ్డి, కార్యదర్శి శ్యామ్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్టు జిల్లా అధ్యక్షులు ధనుంజయ ్య, గుండు శంకరయ్య, కిరాణం



అధ్యక్షులు ఢిల్లీ శంకర్‌రెడ్డి, ఎం.రమేష్, ఢిల్లీ మాధవరెడ్డి, జెల్లా భిక్షం, పిల్లలమర్రి అశోక్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్, ఎర్ర వెంకటేశం, లింగాల లింగం, గట్టు ప్రభాకర్, వీసం నర్సింహారెడ్డి, ఉప్పల క్రిష్ణ, శ్రీనివాస్, వీరోజి, అలివేలు, వీరస్వామి, యజ్ఞమాచారి, చంద్రశేఖర్, రాములు, మల్లేశం, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

# కరీంనగర్ ప్రభుత్వ కాలేజీలో మెడికల్ సీటు సాధించిన శివర్ల రాజు

### అభినందిస్తున్న పలువురు నాయకులు

*నవంబర్ 29 ప్రభాతవార్త*

చింతపల్లి మండలపరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన శివర్ల పర ్వతాలు యాదవ్ శారదల కుమారుడు శివర్ల రాజు యాదవ్ ఇటీవల జరిగిన నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి కరీంనగర్ రామగుండం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. ఈ విద్యార్థి తెలంగాణలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో చదివి సీటు ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల తీదేడు గ్రామ ప్రజలు, స్థానిక సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, ఉప స ర్పంచ్ ధరణిపతి రమణారావు, గ్రామ ప్రజలు, జడ్‌పిహెచ్ఎస్ తీదేడు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఆ విద్యార్థిని అభినందించారు. తీదేడు గ్రామం నుండి ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల ఆ గ్రామ ప్రజలు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అబి నందనలు తెలియజేశారు. గ్రామీణ ప్రాం తంలో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించడం తీదేడు గ్రామానికి గర్వకారణమని పలువురు ప్రజలు, వార్డు సభ్యులు, జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, వార్డు మెంబర్లు ఆ విద్యార్థికి అభినందనలు తెలిపారు.



# లాటరీ పద్ధతి ద్వారా నిరుపేదలకు డబల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ

*చింతపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త*

చింతపల్లి మండలపరిధిలోని గడియగౌరారం గ్రామంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన డబల్ బెడ్‌రూం ఇండ్లు గత సంవ త్సరం పూర్తి అయ్యాయి. దీంతో గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు 25 మందికి మంగళవారం తహసిల్దార్ విశాలాక్షి ఆధ ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా అర్హులైన వారికి గుర్తించి ఆ ఇండ్లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మొదటి విడతగా చేపట్టిన ఈ డబల్ బెడ్‌రూం ఇండ్లను సద్వినియోగ పరుచుకోవాలన్నారు. అదేవిధంగా మిగిలిన అర్హులైన మరికొంత మందికి రెండవ విడతలో ఇండ్లను పూర్తి చేసి



అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, సర్పంచ్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్, ఎంపిటిసి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనా ్నరు.

# భద్రతా సూత్రాలను పాటించాలి

*మేళ్ళచెరువు నవంబర్ 29 ప్రభాతవార్త*

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ పరిశ్రమ గనులలో ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన పర్యావరణ మరియు ఖనిజ సంరక్షణ వారోత్సవాల సభలో అధికారులు మధుసూదన్‌రావు, శ్రీమహేశ్వర మాట్లాడుతూ ఉద్యోగ కార్మికులంతా శ్రద్ధగా భద్రతా సూత్రాలను పాటించాలని కోరారు. మై హోం గనులలో పాటిస్తున్న నియమాలను, చెట్ల పెంపకాలను, పరిశుభ్రతకు నూటికి నూరు మార్కులువేసి అభినందించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. గనులు, పర్యావరణంపై జరిగిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. వనజీవి పద్మశ్రీ దరిపల్లి రామయ్య దంపతులను సత్కరించారు. ఈ



కార్యక్రమాలలో ప్లాంట్‌హెడ్ శ్రీనివాసరావు, సీనియర్ జనరల్ మేనేజర్ నాగేశ్వరరావుతోపాటు మైన్స్ అధికారులు, పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, హెచ్ఎన్ఆర్

*చింతపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త*

చింతపల్లి మండలపరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్ గొడకొండ్ల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త కొడిదూటి లక్ష్మణ్ కుమార్తె, కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం ఎస్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీం ద్రకు మార్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుకంకణాల వెంకటరెడ్డిలు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మా



సా భాస్కర్, పూల యాదయ్య, నిరంజన్‌గౌడ్, మల్లోజు జగనాచారి, ఎ.నర్సింహ, గ్యార పోషయ్య, బెదరకోట భాస్కకొండూరు శ్రీనివాస్, పెద్దయ్య, పోలె నరేష్, జిట్ట జగదీష్, మామిడి పరమేష్, కాశగోని యాదగిరి, మహేష్ తదితరులున్నారు.

# బసవేశ్వర స్వామి భవన నిర్మాణానికి విరాళం

*నార్కట్‌పల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త*

నల్లగొండలో నిర్మిస్తున్న శ్రీ బసవేశ్వర స్వామి భవన నిర్మాణానికి వఅక్కెనపల్లి గ్రామానికి చెందిన వీర శివ లింగాయత్ లింగ బలిజ సంఘం వారు రూ.20,116/- విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గోధుమల నాగయ్య, శివశంకర్, సాయికిరణ్, మహేశ్వర, శేఖర్ పాల్గొన్నారు.



# కరపత్రాల ఆవిష్కరణ

*చౌటుప్పల్, నవంబర్ 29 ప్రభాతవార్త*



నైజాం విముక్తి స్వాతంత్ర్య అమృతోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక రామాయలంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుజ్జుల సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2న చికోటి విజయలక్ష్మి గార్డెన్స్‌లో ఉదయం వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామనగోని శంకర్, దూడల భిక్షం, భిక్షమాచారి, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, అంతటి బాలరాజు, కామిశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, దాసోజు భిక్షమాచారి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, దిండు భాస్కర్, ఉబ్బు బుచ్చయ్య, చేకూరి వెంకటేశం, మల్లేశం, గోశిక పురుషోత్తం, ఊడుగు వెంకటేశం, కంది భూపాల్‌రెడ్డి తదితరులున్నారు.

# కొనసాగుతున్న అయ్యప్ప భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, నవంబర్ 29 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం 18వ రోజు బబ్బూరి రాజు-మనిషాల పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, తోర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, చొవ్వోజు మల్లేశంచారి, ఐతగోని శ్రీను, దేశగోని రాజు, జోర్క నగేష్, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, అనిల్, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్ తదితరులున్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

*మఠంపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త*



బాల్య వివాహాలపై ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక ్కరు తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించిన అవగాహన పోస్టర్‌ను మంగళవారం మండలకేం ద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మఠంపల్లి ఎస్ఐ ఇరుగు రవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సోమమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక ్కరు బాల్య వివాహాలు చేయడంపై జరిగే ఇబ్బందులపై అవగాహన కలిగి ఉండాలని, బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా బంధువులపై చర్యలు ఉంటాయని, బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. వ్యక్తిగత ఆర్థిక లావాదేవీల విషయాలపై అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని వారుకోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ బాలరక్ష భవన్ సిబ్బంది సంరక్షణ అధికారి షేక్ నాగుల్‌మీరా, సాయి త్రిలోక్, సఫియా, ఏఎస్ఐ సైదులు, హెడ్ కానిస్టేబుల్ సిహె చ్.గోవిందు, పిసి జయరాములు, శాంతమ్మ, సాయమ్మ పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ హాస్టల్ వసతి సామర్ధ్యాన్ని పెంచాలి

## విద్యార్థుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్న వైనం

*నడిగూడెం, నవంబర్ 29 ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రారంభించిన మోడల్ స్కూల్స్‌లో విద్యార్థులందరికీ హాస్టల్ వసతి కల్పించకపోవడంతో ఎంతో మంది విద్యార్థులు నిత్యం వచ్చి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక్కొక్క మోడల్ స్కూల్‌లో కేవలం 100 మంది బాలికలకు మాత్రమే ఉండే విధంగా వసతి కల్పించారు. ఆయా పాఠశాలల్లో ముందుగా ఇంటర్మీడిమెట్ బాలికలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అనంతరం సీట్లు మిగిలితే పదవ తరగతి బాలికలకు హాస్టల్ వసతి కల్పిస్తున్నారు. మిగిలిన విద్యార్థులంతా ఆయా గ్రామాల నుండి నిత్యం వచ్చి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించక తప్పడం లేదు. 2013లో రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ స్కూల్స్‌ను ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 32 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 9, నల్లగొండ జిల్లాలో 17, యదాద్రి భువనగిరి జిల్లాలో 6 మోడల్ స్కూల్స్ ఉన్నాయి. స్కూల్స్ ప్రారంభించినప్పుడు 6,7,8 ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభించి నిర్వహించారు. వృత్తి విద్యా



కోర్సులు కూడా కొనసాగుతున్నాయి. కో ఎడ్యుకేషన్ కావడంతో బాలురు, బాలికలు పాఠశాలల్లో చేరి హాస్టల్ వసతి లేక రోజు వెళ్లి వస్తున్నారు. కొన్ని చోట్ల మండల కేంద్రాల్లో మోడల్ స్కూల్స్ ఉండగా మరికొన్ని చోట్ల చుట్టుపక్కల గ్రామాల్లో ఏర్పాటు చేశారు. దీంతో సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో సకాలంలో పాఠశాలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలు ప్రారంభించి దశాబ్ద కాలం కావస్తున్నా పూర్తి స్థాయిలో హాస్టల్ వసతి కల్పించకపోవడ ం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్ భవనాలను నిర్మించి కేవలం 100 మంది బాలికలకు మాత్రమే హాస్టల్ వసతి కల్పించడంతో మిగిలిన వారు



కూడా హాస్టల్ వసతి కల్పించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. హాస్టల్ వసతి సామర్ధ్యాన్ని పెంచితే విద్యార్థులందరికీ ఇబ్బ ందులు తొలగనున్నాయి. హాస్టల్ నిర్వహణకు ఎలాగో సిబ్బందిని నియమించారు. హాస్టల్ వసతి సామర్ధ్యాన్ని పెంచితే ఈ సిబ్బందితోనే నిర్వహించడంతో పాటు మరికొంత మంది విద్యార్థులకు హాస్టల్ వసతి కలగనుంది. ఇంగ్లీష్ మీడియంలో విద్యాభోదన చేయడం, పర్మినెంట్ ఉపాధ్యాయులను నియమించి విద్యాభోదన చేయిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు అక్కడే ఉంటే చదువులో మరింత రాణించే అవకాశం ఉంటుందని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం హాస్టల్ వసతి సామర్ధ్యాని ్న పెంచేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. మోడల్ స్కూల్స్ ప్రారంభమైన నాటి పరిస్థితిని ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే ప్రతి సంవత్సరం పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. 10వ తరగతి, ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షా ఫలితాలు కూడా ఆశించిన స్థాయిలో ఉంటున్నాయి. ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన విద్యార్థులు ఇ ంజనీరింగ్‌లో కూడా సీట్లు సాధిస్తున్నారు. విద్యార్థులు నిత్యం ఆయా గ్రామాల నుండి పాఠశాలలకు వెళ్లి రావాలంటే సమయం వృధా అవుతున్నందున హాస్టల్ వసతి సామర్ధ్యాలను పెంచి విద్యార్థులందరికీ వసతి సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

# వైఎస్ఆర్‌టిపి ఆద్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

## బారీ రాస్తారోకో.. ఎక్కడి వాహనాలు అక్కడే

*భువనగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త :*

వైఎస్ఆర్‌టిపి అధినేత్రి వైస్ షర్మిల అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళవారం వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు అతహార్ ఆద్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బారీ రాస్తారోకో నిర్వహించి సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అతహార్ మాట్లాడుతూ వైఎస్ షర్మిల చేస్తున్న పాధయాత్రకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక తెరాస గూండాలు వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో కొనసాగుతున్న షర్మిల పాదయాత్రను అడ్డుకోవడానికి షర్మిల బస చేసే బస్సుకు నిప్పు పెట్టి ప్లెక్సీలు దగ్ధం చేసి కార్యకర్తలను కొట్టడం జరిగిందని, అంతేకాక దాడి చేసిన వారిని వదిలి షర్మిలను అక్రమంగా అరెస్టు చేశారని అతహార్ తీవ్రంగా మండిపడ్డారు. తెరాస నాయకులకు దమ్ముంటే ప్రజా సమస్యలపై చర్చకు రావాలని అంతేకాని ఇలా దాడులు చేయడం పిరికిపంద చర్య అన్నారు. మరొక్కసారి షర్మిల జోలికి వస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. తెలంగాణలో కెసిఆర్ నిరంకుశ పాలక కొనసాగుతుందని, ప్రశ్నించే గొంతుకలను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక



విధానాలను ఎండగడుతున్న షర్మిలను అక్రమ అరెస్టు చేశారని, రాబోయే ఎన్నికల్లో కెసిఆర్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేశ్ గౌడ్, మహిళా అద్యక్షురాలు కరుణం పద్మ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షకీల్, జిల్లా ఎస్సి సెల్ అద్యక్షులు కరకాల రమేష్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు లింగాచారి, పట్టణ అద్యక్షులు సాయినివాస్, నాయకులు వాహెద్, బాలశంకర్, జహంగీర్, ప్రశాంత్, శ్రీనివాస్, ఉమేష్, రాఖేష్, అనీల్, శివశంకర్, ఆమెర్, సోహెల్, వెంకట్, జుబైర్, అసద్, జవ్వద్, వసీం తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రాం భవన్‌లో రోడ్ల పనులు ప్రారంభించండి

*భువనగిరి టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త :*

బాబు జగ్జీనవ్‌రాం భవన్ ప్రాంగణంలో సిసి రోడ్ల పనులు ప్రారంభించాలని మున్సిపల్ చైర్మన్ ఎన్నిబోయిన అంజనేయులు, కమీషనర్ నాగిరెడ్డిలకు మంగళవారం కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ వినతిపత్రం సమర్పించారు. పట్టణంలోని 12వ వార్డు శిల్ప హోటల్ వెనకాల జగ్జీవన్ భవన్ ప్రాంగణంలో సిసి రోడ్ల నిర్మాణం కోసం గత ఎనిమిది నెలల క్రితం నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ ఈ రోజువరకు పనులు మొదలు పెట్టలేదని, టెండర్ టైపీరియడ్ అయిపోయిన దృష్ట్యా ఆ పనులకు బేసిక్ లేకుండా గత టెండర్ ప్రక్రియ ద్వారా పనులు ప్రారంభించారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంబందించి సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నప్పటికీ భవన ప్రాంగణంలో సిసి రోడ్ల నిర్మాణం లేకపోవడం వల్ల పెద్ద పెద్ద చెట్లు,



మొక్కలు మట్టి కుప్పలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటున్నారని గత మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనేకమార్పు చర్చించనారని, జనరల్ ఫండ్ రూ.4 లక్షల 70 వేలు వెచ్చించి టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు ప్రారంభించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, కౌన్సిలర్ వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌గా నియామకం

*నడిగూడెం, నవంబర్ 29 ప్రభాతవార్త*



మండలంలోని వల్లాపురం గ్రామ అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్న అంకటి జ్యోతి అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌గా నియామకమయ్యారు. అంగన్‌వాడీ టీచర్‌గా 10 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో రాత పరీక్ష నిర్వహించింది. సదరు పరీక్షలో జ్యోతి ఉత్తీర్ణత సాధించడంతో అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌గా పదోన్నతి కల్పిస్తూ మోతె మండల అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌గా నియమించారు. నియామక పత్రాన్ని ఆమె మంగళవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ నుండి అందుకున్నారు.

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా మట్టి పెళ్లి సైదులు

*సూర్యాపేట, నవంబర్ 29, ప్రభాతవార్త:*

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా మట్టి పెళ్లి సైదులు తిరిగి ఎన్నికమోతే, నవంబర్ 29, ప్రభాతవార్త: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా మోతే మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన మట్టి పెళ్లి సైదులు తిరిగి రెండోసారి ఎన్నికయ్యారు. 2017 నవంబర్ 29న మొదటిసారి ఎన్నికైన ఆయన ఈనెల 26 న నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు కోటయ్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన తెలంగాణ వసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ద్వితీయ మహాసభలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు, మెట్లు ,ఉపాధి హామీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. వీరి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## సమాజ మార్గదర్శకులు జర్నలిస్టులు

*భువనగిరి టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త :*



సమాజ మార్గదర్శకులు జర్నలిస్టులు అని ప్రజా సంఘాల ఐక్య వేధిక జిల్లా అద్యక్షులు బట్టు రాంచంద్రయ్య అన్నారు. మంగళవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఎంప్లాయిస్ బిల్డింగ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమైక్య టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొనుపుల వివేకానందను జర్నలిస్టు, ప్రజా సంఘాల, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు ఆద్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా రాంచంద్రయ్య మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ సేవకులుగా ప్రజా శ్రేయస్సు కోరుతూ సాగుతుంటారన్నారు. ఈ సందర్భంగా వివేకానందకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు షేక్ ఉస్మాన్ షరీఫ్, వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేశ్, టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల జలందర్, మాజి మార్కెట్ కమిటి డైరెక్టర్ హిరేకార్ రమేష్, ఉబ్బు లింగస్వామి, బిజెవైఎం భువనగిరి టౌన్ ప్రెసిడెంట్ కనుకుంట్ల రమేష్, కోటి, ఆలే విజయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ అద్యక్షులుగా బొడ్డు అంజనేయులు యాదవ్

*గుండాల, నవంబర్ 29 ప్రభాతవార్త :*

యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా యూత్ అధ్యక్షులుగా గుండాల మండలం, పెద్దపడిశాల గ్రామానికి చెందిన బొడ్డు అంజనేయులు యాదవ్‌ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ యాదవ హక్కుల ఆశయ సాధన కోసం అహర్నిషలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.